అనుదినం.. జనస్వరం

నవతెలంగాణ

మన నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల ప్రత్యేక సంచిక

నిజామాబాద్-కామారెడ్డి | 08 పేజీలు | శనివారం 30 సెప్టెంబర్ - 2023

అభివృద్ధికి కేరాఫ్ నిజామాబాద్ నగరం

- నగరంలో సంక్షేమం అందని ఇల్లు లేదు.. అభివృద్ధి చేయని గల్లీ లేదు
- రూ.120 కోట్లతో అంతర్గత రోడ్ల అభివృద్ధి
- విద్య, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా నిజామాబాద్ : ఎమ్మెల్యే బిగాల

బి, రాజు, నవతెలంగాణ, కంఠేశ్వర్

బముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక పాలనలో అభివృద్ధి-సంక్షేమం లో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సుచిగా మారిందని 60 ఏండ్ల వెనుకబాటుని కేవలం 9 సంవత్సరాలలో అధిగమించామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త అన్నారు. గత పాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోని నిజామాబాద్ నేడు కొత్త హంగులతో కనిపిస్తుందని తెలిపారు. అభివృద్ధికి నిలయంగా నిజామాబాద్ మారిందని, నగరంలో సంక్షేమం అందని ఇల్లు లేదని అభివృద్ధి చేయని గల్లీ లేదని



3లో..

ఎల్లారెడ్డి బాహుబలి ఎవరు?

- సంక్షేమ పథకాలపైనే ఎమ్మెల్యే జాజాల ఆశలు
- కాంగ్రెస్‌లో వడ్డెపల్లి, మదన్‌మోహన్ పోటాపోటీ
- బీజేపీలో ఎవరి దారి వారిదే
- ఎటు తేల్చుకొని ఏనుగు రవీందర్‌రెడ్డి

తిరుపతిరెడ్డి, నవతెలంగాణ, రామారెడ్డి.

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రాజకీయం రంజుగా మారింది. ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు టికెట్ కేటాయించగా.. కాంగ్రెస్‌లో వడ్డెపల్లి సుభాశ్‌రెడ్డి, మదన్‌మోహన్ రావు మధ్య పోటీ నెలకొంది. ఇక బీజేపీ పార్టీలో ఎవరిదారి వారిదే అన్న చందంగా మారింది. గతంలో బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నించగా.. ఇంకా సిగ్నల్ రాకపోవడంతో ఎటు తేల్చుకోలేకపోతున్నారు.

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రాజకీయం రసవత్తంగా మారే అవకాశం ఉంది. టిడిపికి కంచుకోటగా ఉన్న ఎల్లారెడ్డి నియోజకవర్గం వరుసగా 1989, 1994, 1999లో టిడిపి తరపున నేరెళ్ల ఆంజనేయులు ఎమ్మెల్యేగా గెలుపొంది, మంత్రిగా పనిచేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ఏనుగు రవీందర్ రెడ్డి టిఆర్ఎస్ తరపున 4 సార్లు గెలుపొందగా, 2018లో ఏనుగు రవీందర్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జాజాల సురేందర్ 35,148 భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆదిలోనే కాంగ్రెస్ పార్టీని వీడి కారు ఎక్కారు. బీఆర్ఎస్ లోకి సురేందర్ వెళ్ళగానే, రవీందర్ రెడ్డి బిజెపిలో చేరారు.

ప్రస్తుతం జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ఎల్లారెడ్డి నుండి అధికార పార్టీ అభ్యర్థిగా జాజాల సురేందర్ బరిలో ఉండగా, సంక్షేమ పథకాలు, బి ఆర్ ఎస్ చేసిన అభివృద్ధితోపాటు, పక్కన గల కామారెడ్డి నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేయడం, బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో గెలుపు పై ధీమాగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి సుభాష్ రెడ్డి, మదన్మోహన్ రావు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

3లో..

నిజామాబాద్ నగరంలో చిరస్థాయిగా నిలిచిపోయే పనులు చేస్తా

- తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు ఇవ్వలేదు
- బీఆర్ఎస్ ఇచ్చిన ఒక్కహామీ నెరవేరలే
- బీజేపీ అర్బన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగర ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ నగర ప్రజలకు చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా పనులు చేస్తానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ ఆర్బన్ నియోజకవర్గ ఇన్చార్జి ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు. నవతెలంగాణ తెలుగు దినపత్రిక నియోజకవర్గం ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీ స్థానం నుండే బీఆర్ఎస్‌కు బీటలు మొదలయ్యాయని, ఆ తర్వాత దుబ్బాక, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలతో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలం పెరుగుతూ ముందుకు దూసుకుపోతోందని అన్నారు. (బీఆర్ఎస్) ప్రాంతీయ పార్టీనే యుద్ధం ప్రకటిస్తే జాతీయ పార్టీ చుస్తు ఊరుకుంటుందా అని, జాతీయ పార్టీ చాలా పెద్దది అని, ప్రతి చోట ఎన్నో రకాల ప్రాంతీయ పార్టీని చూస్తూనే ఉంటుందని అన్నారు. ప్రాంతీయ పార్టీ డౌన్ ఫాల్ కొట్టొచ్చినట్టు కనబడుతుందని, కాంగ్రెస్ బీఆర్ఎస్‌తో కలిసి పనిచేసే పార్టీ అని అన్నారు. నరేంద్ర మోడీ గుజరాత్‌లో 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 9 సంవత్సరాలు దేశ ప్రధానిగా ప్రజాసేవ చేస్తూ ఎటువంటి స్కాంలు లేకుండా పనిచేశారు.. ఇప్పటికి అదేవిధంగా పనిచేస్తూనే ఉన్నారని ఆయన చేస్తున్న పనిని ప్రపంచ దేశాలు చూస్తూ ప్రతి దేశంలోనూ ప్రధానికి స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. ఎన్నికల్లో పోటీ పడుతూ ఆయన ఒక్కడిని ఓడించడానికి దేశద్రోహులు కలిసికట్టుగా ఎదుర్కొంటున్నారని అయినా మూడోసారి ప్రధానిగా 350 సీట్లకుపైగా సాధిస్తారని అన్నారు.

రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల నుండి ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్‌లలో ఇప్పటివరకు ఏ ఒక్క కొత్త పెన్షన్ అందించలేదని, ఎవరైనా చనిపోతే వారి పెన్షన్ డిలీట్ చేశారు తప్పితే, కొత్త పెన్షన్ మాత్రం ఏ ఒక్కరికి అందిన దాఖలాలు లేవని, అటువంటి రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు.



బంగారు తెలంగాణగా అప్పుల తెలంగాణగా మారిందని, రాష్ట్రం మొత్తం అప్పుల యయమైపోయిందని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బడ్జెట్లో మూడోవంతు బడ్జెట్ 60 కోట్లు అప్పులు చెల్లించడానికి పోతుందని అన్నారు. ప్రతి నెల ఉద్యోగులకు వేతనాలు చెల్లించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని, ఒకటో తేదీన రావాల్సిన వేతనాలు పదవ తేదీ వరకు ప్రభుత్వం చెల్లించడం లేదని, ఇలా వేతనాలు ఆలస్యం అవుతున్నందున ఉద్యోగస్తులు బ్యాంకు కు చెల్లించవలసిన ఈఎంఐ లు సరైయిన తేదీలకు చెల్లించక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. రిటైర్మెంట్ కావాల్సిన ఉద్యోగస్తులకు రిటైర్మెంట్ వయస్సును పెంచి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, వయసు పైబడిన ఉద్యోగస్తుల ఆరోగ్యం సహకరించక విధి నిర్వహణ సక్రమంగా చేయని పరిస్థితి ఏర్పడుతుందని ఆరోపించారు. అదేవిధంగా ఉద్యోగస్తులు రిటైర్మెంట్ పొందితే వారికి సెటిల్మెంట్ చేయాల్సిన పరిస్థితి వస్తుంది కదా... దానికి సరిపడే డబ్బులు లేక రిటైర్మెంట్ వయసును పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు లక్షల ఉద్యోగ ఖాళీలను ఉంచుకొని ఉద్యోగ భర్తీలు చేయడం లేదని అన్నారు. దానికి తోడు రిటైర్మెంట్ వయసు పెంచి అదే ఉద్యోగస్తులకు పని భారరి పెంచారని అన్నారు. రిటైర్మెంట్ వయసు తగ్గించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉంటే ఎటువంటి చెడు అలవాడలకు, బానిసలు కాకుండా ఉండే విధంగా ప్రభుత్వం చూసుకోవాల్సిందని అన్నారు.

ప్రభుత్వ సొమ్మును అవినీతి చేసుకుంటూ, ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకుంటూ, టెక్నికల్‌గా దోచు కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కబ్జాలు చేస్తూ, సొమ్ము చేసుకుంటు దర్జాగా దోచుకుంటున్నారని ఆరోపించారు.

ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నేరవేర్చలేదని ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానాన్నా హామీ ఎటుపోయిందని, నిరుద్యోగ భృతి ఎక్కడ కొనసాగుతుందని ప్రశ్నించారు. హుజూరాబాద్ ఎన్నికల ముందు చెప్పిన దళిత బంధు ఇంకా ఏ నియోజకవర్గం లో అమలు కావడం లేదని, కేసీఆర్ పెద్ద రైతు ద్రోహి అని, రైతు బంధు పథకంతో 70 శాతం డబ్బులు దొరల జేబులోకే పోతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఖజానా అంత ఖాళీ చేసి కల్వకుంట్ల కుటుంబం (అకౌంట్లో) ఖాతాలలో జమ చేసుకుంటున్నారని అన్నారు.

వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు 10 వేల రూపాయలు ఎక్కడ ఇచ్చావో చెప్పు అని ప్రశ్నించారు. రైతులకు రైతు బంధు ఇచ్చి రైతులకు ఇవ్వవలసిన ఎరువులు, రైతు పనిముట్లు సబ్సిడీ లు అన్నీ ఎత్తివేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సామాన్యుడి నడ్డివిరిసేలా ఆర్టీసీ చార్జీలు, పెట్రోల్ డీజిల్ ధరలు, భూములు, ఇండ్ల రిజిస్ట్రేషన్ ధరలు విపరీతంగా పెంచేశారని వివరించారు.

బీజేపీ ప్రభుత్వం కుల, మత, రాజకీయాలకు అతీతంగా కరోనా సమయంలో కరోనా వ్యాక్సిన్ ఉచితంగానే పంపిణీ చేశారని అన్నారు. మూడేళ్లుగా రేషన్ షాపుల్లో ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. ఉజ్వల యోజన పథకం కింద 10వేల ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించడం జరిగిందని, ఆత్మనిర్బర్ భారత్ పథకంలో భాగంగా స్ట్రీట్ వెండర్తకు ఎటువంటి పూచీకత్తు లేకుండా లోన్ సౌకర్యం అందిస్తూ సక్రమంగా చెల్లించిన వారికిలోన్ డబ్బులను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ముద్ర లోన్ 50 వేల నుండి 10 లక్షల వరకు అందిస్తుందని తెలిపారు. అవినీతి తగ్గించడానికి అన్‌లైన్ పేమెంట్లు, అందరికీ 435 రూపాయలకే జీవిత బీమా, యాక్సిడెంట్స్ బీమా తీసుకు వచ్చారని అన్నారు.

నిజామాబాద్ నగర, అర్బన్ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు లేవని, నగరంలో ప్రతి డివిజన్‌లో కాలనీల్లో రోడ్లు సరిగ్గా లేవని, మోరీ నీరు వెళ్ళే పరిస్థితి లేదని, ఎక్కడపడితే అక్కడ మురికి నీరు నిలిచి పోతుందని అన్నారు. నగర ప్రజలకు ఎటువంటి మౌలిక వసతులు కావాలో ప్రతి డివిజన్, కాలనీలను సందర్శించి తెలుసుకున్నానని, వారందరికీ సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే నిమ్స్ తరహా ప్రభుత్వ వైద్యం అందిస్తామని చెప్పారు.. ఇప్పటివరకు ఎక్కడ ఏర్పాట్లు చేయలేదు.. ప్రతి డివిజన్‌లో బస్తీ దవాఖానా ఏర్పాటు చేస్తాము అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో సక్రమమైన వైద్య పరికరాలు లేవు, ఉన్న పరికరాలకు టెక్నిషియన్స్ లేరు, సరిపడు వైద్య సిబ్బంది లేరని అన్నారు. నగరంలో విద్యా సంస్థలలో భవనాలు లేవు, ఉపాధ్యాయులు లేరు.. తరగతి గదులు లేవు అని అన్నారు. నగర ప్రజల అవసరాలు, పనులు ఆ హామీలన్నీ స్క్రాచ్ కార్డు లాగానే పని చేస్తున్నాయని అన్నారు. ఎక్కడ ఏ పనిచేసిన డ్రైనేజ్, ట్యాంక్ బండ్ వంటి పనులు ప్రారంభించిన సమయంలో ఒక బడ్జెట్‌ని కేటాయిస్తున్నారన్నారు. ఆ బడ్జెట్ తో పని పూర్తి కాలేదు అంటూ వారికి కావాల్సినప్పుడల్లా బడ్జెట్‌ని కేటాయించుకుంటూ ఆ డబ్బులని (వాడుకుంటు) అవినీతి చేస్తున్నారని ఆరోపించారు.

ఏ డివిజన్ కాలనీకి వెళ్ళిన బీజేపీ పార్టీకి స్వాగతం పలుకుతున్నారని అన్నారు. నగరంలో చిరస్థాయిగా నిలిచిపోయే పనులు చేస్తానని నగర ప్రజలకు హామీ ఇస్తున్నానని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే కనబడుతోంది

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్
- నగరంలో అభివృద్ధి జరగలేదు
- 75కుపై గా సీట్లు సాధిస్తాం



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే కనబడుతోంది తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమిలేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నవతెలంగాణ తెలుగు దినపత్రిక నియోజకవర్గ ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 135 కోట్లతో డ్రైనేజ్ అక్కడే ఆగిపోయిందని, సుందరీకరణ పేర్లతో అభివృద్ధి ఏమి జరగడం లేదని, స్లం ఏరియాల్లో చిన్నపాటి వర్షానికి కూడా నీరు ఇండ్లలోకి వచ్చేస్తున్నాయని అన్నారు. 100 కోట్లు ఎటుపోయాయని ప్రశ్నించారు. నూతన కలెక్టరేట్ ఏర్పాటుచేశారు కానీ పెద్ద వర్షం పడితే మునిగిపోయే పరిస్థితి ఉందని, ఇప్పటివరకు నిజామాబాద్‌కు ఒక ఫ్యాక్టరీని కూడా తీసుకురాలేదని, ఒక ఇండస్ట్రీని కూడా నిర్మించలేదని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో రైతులు పండించే పసుపు పంటకు ఇప్పటివరకు సరైన గిట్టుబాటు ధర రావడంలేదని, 2013లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 16 వేల రూపాయలు పసుపు ధర పలికిందని, రైతులకు ప్రభుత్వం చేసింది ఏమీ లేదని దీంతో స్పష్టమవుతుందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే నిజామాబాద్‌కు మెడికల్ కాలేజ్‌ని తీసుకురావడం జరిగిందని, అయినప్పటికీ ఇప్పటికీ అందులో సరైన సిబ్బంది, వైద్యులు లేక జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదే విధంగా నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ యూనివర్సిటీని తెచ్చినా అందులో పనిచేసే విసి డబ్బులకు అలవాటు పడి ఏసీబీకి పట్టుబడ్డారు అని వివరించారు.

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌ను ఇంటికి పంపడం ఖాయమని, నిజామాబాద్ జిల్లాలో ఇప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ఆరు నియోజకవర్గాల్లో గెలుపొందుతుందని అన్నారు. రానున్న మరో 3 నెలలో మరింత మెరుగుపడి తొమ్మిది నియోజక వర్గాల్లోను గెలుపొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్ నిరుద్యోగులకు, పేదలకు, రైతులకు, గిరిజనులకు, దళితులకు అందరికీ అన్యాయం చేసిందని అన్నారు. రాష్ట్రం సాధించిన ప్రగతి ఏం లేదని అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా 75కు పైగా సీట్లను సాధిస్తామని అన్నారు.

బీజెపి, బీఆర్ఎస్ ఒకే తానుముక్కలని, కేంద్రంలో పెట్టే ప్రతి బిల్లుకు బీఆర్ఎస్ వత్తాసు పలికిందని వారికి ఓటు వేసిందని అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఉన్న ఢిల్లీ ఉపముఖ్యమంత్రిని అరెస్టు చేశారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూతురు ఎమ్మెల్సీ కవిత కేసులో ఆరో వ్యక్తిగా ఉన్న ఆమెను ఎందుకు అరెస్టు చేయలేదని, అదే కేసులో తొమ్మిదవ వ్యక్తిని ఏ విధంగా అరెస్టు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీఆర్ఎస్‌కు బిజెపికి ఉన్న ఇంటర్నల్ ఒప్పందం వల్లనే కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవితని జైల్లో పెట్టలేదని, ఈడి, సీబీఐ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుని పూర్తిగా కమిషన్ల కోసమే నిర్మించారని వివరించారు. బిజెపికి కాంగ్రెస్‌తో పోటీ ఏంటి? బీఆర్ఎస్‌తోనే కాంగ్రెస్‌కు ఫైట్ టైట్గా ఉంటుందని అన్నారు.

నిజామాబాద్ అర్బన్‌లో ఏమాత్రం అభివృద్ధి చెందలేదు..

మెడికల్ కళాశాల, తెలంగాణ యూనివర్సిటీ, రాజారాం స్టేడియం కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకు వచ్చాయని అన్నారు. జక్రాన్‌పల్లి లో ఎయిర్ పోర్ట్ కు కాంగ్రెసే శ్రీకారం చుట్టిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాకు ఏ ఒక్క పరిశ్రమ, విద్యా సంస్థ తీసుకు రాలేవని, బాండ్ పేపర్ మీద రాసిన ఎంపీ ఇప్పటికి పసుపు రైతులకు చేసింది ఏమీ లేదు అని అన్నారు.

కలగానే బంగారు తెలంగాణ

బంగారు తెలంగాణ అనే పదం వరకే ఉండిపోయింది అది కలగానే మిగిలిపోయింది అని అన్నారు. ఎన్ని వేల డబుల్ బెడ్ రూం కట్టించారో ఎమ్మెల్యే జవాబు చెప్పాలని అన్నారు. ఆకాంక్షల కోసం తెచ్చుకున్న తెలంగాణలో ఏదీ నెరవేరలేదని అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ కమిషన్ల కోసం చేశారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 9 సంవత్సరాల్లో ఇప్పటివరకు 40వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదని, చేసిన ఉద్యోగాలు అన్ని ఔట్సోర్సింగ్ పద్ధతిన, కారుణ్య నియామకంలో కూడా పూర్తిగా భర్తీ చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, బ్యాక్లాగ్ ఉద్యోగాలు అన్ని పూర్తి చేస్తామని అన్నారు. ఒక ఉద్యోగం వస్తే పదిమందికి ఉపయోగపడు తుందని, అర్హులైన వారందరికీ పెన్షన్ అందిస్తామని, గిట్టుబాటు ధరలతో పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసేవిధంగా సహకరిస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం అమరులైన కుటుంబాలకు న్యాయం చేస్తామని, ఆ కుటుంబాలకు భద్రత కార్డు అందిస్తామని, అమరుల కుటుంబాలకు 25 వేలు అందిస్తామని అన్నారు. అమరుల స్థూపంపై అమరులైన వారి పేర్లను చెక్కిస్తామని తెలిపారు. కోట్ల రూపాయలతో నిర్మించిన అమరవీరుల స్థూపంలోను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో వచ్చిన కమిషన్ డబ్బులతో మహారాష్ట్రలో వెళ్లి అక్కడ డబ్బులు ఖర్చు పెడుతూ, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని, కేసీఆర్ బీజెపి ఏజెంట్ అని అన్నారు.

నగరం అభివృద్ధి చెందాలంటే

మాస్టర్‌ప్లాన్ చాలా కీలకం

- అభివృద్ధి అంటే రోడ్లు, సెంట్రల్ లైటింగ్ కాదు
- ఫైనల్ మాస్టర్ ప్లాన్ ఎందుకు అమలు చేయడం లేదు..?
- బీజేపీ జిల్లా అధ్యక్షులు బస్వ లక్ష్మీనర్సయ్య



ఆమంద్ ప్రవీణ్, నవతెలంగాణ, నిజామాబాద్‌సిటీ

నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ చాలా కీలకం అని బిజెపి జిల్లా అధ్యక్షుడు బసవ లక్ష్మీ నర్సయ్య అన్నారు. నిజామాబాద్ నగరానికి మాస్టర్ ప్లాన్ 1974 ప్రకారం ఇప్పటివరకు పూర్తి కాలేదు. ఇప్పటికే ఇంకా ఎన్నోసార్లు రివైజ్ చేయవలసింది ఉండేదని, అలా చేయడంతో నగరం అభివృద్ధి చెందేదిఅని, ఎన్నో మార్పులు చేర్పులు జరిగేది అని అన్నారు. నిజామాబాద్ నగరం 1974 జనాభా లెక్కల ప్రకారం మాస్టర్ ప్లాన్ ఇప్పటివరకు 1994, 2004, 2024 లో కూడా మాస్టర్ ప్లాన్ అమలు జరిగేదని, ఇప్పటికి నిజామాబాద్ నగరం జనాభా ఎంతో పెరిగిపోయిందని అన్నారు. గత ప్రభుత్వాలు ప్రస్తుత ప్రభుత్వం నేటికీ మాస్టర్ ప్లాన్ అమలు చేయలేదని, అటువంటిది 2015 మాస్టర్ ప్లాన్ రివైజ్ చేసినప్పటికీ పూర్తిగా తప్పులతడకగా ఉందని, ప్రజలు దానిని అనుమతించలేరని, అది పూర్తిగా ఫైనల్ మాస్టర్ ప్లాన్ కాదు అని అన్నారు. దాంతోపాటుగా ఇప్పటికీ 1974 నుండి నేటి వరకు డ్రాఫ్ట్ ప్లాన్ ప్రకారమే వ్యవహరిస్తున్నారని, ఫైనల్ మాస్టర్ ప్లాన్ ఎందుకు అమలు చేయడం లేదని, ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. టౌన్ ప్లానింగ్ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లోనే ఉందని, ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి ఏమాత్రం కూడా మాస్టర్ ప్లాన్ పైన, పట్టణ ప్రజల పైన చిత్తశుద్ధి లేదని అన్నారు. మాస్టర్ ప్లాన్ పూర్తిగా అమలు జరిగితే నిజాంబాద్ నగర ప్రజలకు ఎన్నో రకాలుగా, నగరం అభివృద్ధి చెందడంతో పాటు నగర ప్రజలకు అన్ని రకాలుగా, అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని గార్డెన్ ప్రాంతం, ప్లే ఏరియా , కమర్షియల్ ఏరియా, ఇండస్ట్రియల్ ఏరియా ఇలా అన్ని రకాలుగా మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచి అభివృద్ధి జరుగుతుందని, అప్పుడే ప్రజలకు అందుబాటులోకి అన్ని సౌకర్యాలు వస్తాయని అన్నారు. ఇప్పటివరకు ఏ ప్రజా ప్రతినిధులు కూడా నిజామాబాద్ నగరానికి అభివృద్ధి చేయలేదని, ఇది పట్టణ ప్రజలకు ఎంతో ఇబ్బందికరంగా ఉందని తద్వారా నిజాంబాద్ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.

అభివృద్ధి అంటే 9 సంవత్సరాలుగా రోడ్లు వేయడం సెంటర్ లైట్లు పెట్టడంకాదని,అభివృద్ధి పేరుతో పూర్తిగా ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడుతున్నారని, అవినీతి చేయడానికే అభివృద్ధి అని మాటలతో ముందుకు నెట్టుకెళ్తున్నారని అన్నారు. తొమ్మిది సంవత్సరాల క్రితమే బొడ్డెమ్మ చెరువు పై ట్యాంక్ బండ్ నిర్మించేటప్పుడు మూడు కోట్లు కేటాయించినపుడే 30 కోట్ల వరకు దాని బడ్జెట్ ను తీసుకెళ్తారని గతంలోనే ప్రజలకు తెలిపానని అన్నారు. ఇన్ని కోట్లు ఖర్చు చేసినా, ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం చాలా విడ్డూరంగానే ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రతి పైసా ప్రజలకు క్షేమం కోసం, ప్రజాప్రయోజనాలకే ఉపయోగించాలి కానీ ప్రతి పైసా అవినీతి చేయడానికి ఉపయోగిస్తున్నారనేది కొట్టొచ్చినట్టుగా కనబడుతుందని ఆరోపించారు.

ఎల్లారెడ్డి బాహుబలి ఎవరు?

-మొదటిపేజీ తరువాయి

గాంధీ భవన్‌లో ఇరువు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. గత ఎన్నికల్లో మదన్ మోహన్ రావు జహీరాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేసి అతి తక్కువ ఓట్లతో ఓడిపోగా, ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్లారెడ్డి నుండి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. వీరితో పాటు విద్యార్థి నాయకులు నిజ్జన రమేష్ టీజేయస్ నుండి పోటీకి రెడీగా వున్నారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టి, పార్టీ ఆది నాయకుల మద్దతుతో బి ఫాం తెచ్చుకుంటామని మదన్ మోహన్ రావు సన్నిహిత వర్గాలు చెప్తుండగా, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి గత ఎన్నికల్లో టికెట్ కేటాయించి, అధిష్టానం వాపస్ తీసుకొని షబ్బీర్ అలీ ఆశీస్సులతో జాజాల సురేందర్‌కు కేటాయించారు. గతంలోనే అన్యాయం జరిగిందని, నియోజకవర్గంలో పేదల కోసం స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆరోగ్య శిబిరాలు, ఉచిత బస్సు సౌకర్యాలతో పాటు ప్రజాసేవ చేస్తున్నానని టికెట్ మాకేనని సన్నిహితులు చెప్తున్నారు.

ఏకంగా ప్రచార రథాలను ప్రారంభించడం చర్చనీయానికి దారి తీయగా, బిజెపిలో గతంలో పోటీచేసిన బాణాల లక్ష్మారెడ్డి, పైళ్ళ కృష్ణారెడ్డి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. నియోజకవర్గంలో అభ్యర్థిగా నిలదొక్కుకోవడానికి విఫలమవు తున్నారు. ఏనుగు రవీందర్‌రెడ్డి బిజెపిలో చురుకుగా పాల్గొనక పోవడం, కాంగ్రెస్‌లో చేరుతాడని ప్రచారం జరిగినా, ఎటు తేల్చుకోలేక, క్యాడర్ కూడా సందిగ్ధంలో ఉంది. ఏది ఏమైనా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మధ్యలో పోటీ ఉంటుందని నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. ఒకవేళ మదన్ మోహన్‌రావు, సుభాష్ రెడ్డిలు కాంగ్రెస్ అధిష్టానం బుజ్జగించి ఒకరికొకరు సహకరించుకుంటే, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల మధ్య తీవ్ర పోటీ ఉంటుందని నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. ఏది ఏమైనా ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది నియోజక వర్గంలో సర్పంచులు, బిఆర్‌ఎస్ నుండి, కాంగ్రెస్ లోకి, కాంగ్రెస్ లో నుండి బీఆర్‌ఎస్ లోకి ఇప్పుడే ఇలా వెళ్తే, ఎన్నికలు వచ్చేనాటికి మరెలా ఉంటుందని చర్చ జరుగుతుంది. ఎల్లారెడ్డి ప్రజలు ఎవరికి పట్టం కడతారో వేచి చూద్దాం.

అభివృద్ధికి కేరాఫ్ నిజామాబాద్ నగరం

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. 120 కోట్ల రూ.లతో అంతర్గత రోడ్ల అభివృద్ధి చేశామని, విద్య, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా నిజామాబాద్ మారిందని అన్నారు. నిజామాబాద్ నగరం నలు దిక్కులా విశాలమైన రోడ్లు ఆకర్షణీయమైన చెట్లతో సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఖాళీ స్థలాలలో పార్కులు, ఓపెన్ జిమ్‌లు నిర్మించాం..ఆధునిక సదుపాయాలతో వైకుంఠ ధామాలు నిర్మించాం. నగర ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేదతీరడానికి మినీ ట్యాంక్ బండ్ నిర్మించామని తెలిపారు. ప్రతి డివిజన్‌కు కోటి రూపాయలు టీయూఎఫ్ఐడి నిధులతో డ్రైనేజీలు, రోడ్లు, కల్వర్టులు నిర్మిస్తున్నామని చెప్పారు. నిజామాబాద్ నగరం అభివృద్ధి కి తోడ్పాటుని అందించేందుకు లోని ప్రతి డివిజన్ కోటిరూపాయలు మంత్రి వర్యులు కేటీఆర్ మంజూరు చేశారు. ఈ నిధులతో ప్రణాళికతో అభివృద్ధి చేస్తానని మీకు మాటిస్తున్నానని అన్నారు.

పేదల జీవితాల్లో

వెలుగులు నింపాలనేదే నా ఆకాంక్ష



- లక్ష్మీబాయ్ విట్టల్‌గుప్తా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ధన్‌పాల్ సూర్యనారాయణ
- 20 సంవత్సరాలుగా సేవాకార్యక్రమాలు
- వివాహాలకు పుస్తెమట్టెలు అందజేత
- ఆలయాలకు విరివిరగా విరాళలు
- గణేష్ మండళ్లకు సహకారం, దుర్గామాతలకు చీరలు పంపిణీ
- సూరన్న విద్యాపథకంద్వారా పేదవిద్యార్థులకు చేయూత

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనేదే నా ఆకాంక్ష అని లక్ష్మి భాయ్, విట్టల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ధన్‌పాల్ సూర్య నారాయణ అన్నారు. ప్రజాసేవ అంటే ముందు నిజామాబాద్ నగర ప్రజలకు గుర్తు వచ్చే పేరు ధన్‌పాల్ సూర్య నారాయణ. ప్రజాసేవ చేస్తూ నిత్యం ప్రజల్లోనే ఉంటున్నారు. ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరికి కాదన కుండా ఉత్తి చేతులతో ఎవరిని పంపకుండా, సేవ చేయడమే ఆయన నైజాంగా మార్చుకొని ప్రతి ఒక్కరికీ ఏదోవిధంగా సహాయ సహకారాలు అందిస్తునే ఉంటారు. చదువు కోవాలనుకునే వారికి పుస్తకాలు, చదువుకు అయ్యే ఫీజు ట్రస్ట్ ద్వారా అందిస్తారు. నేటి సమాజంలో ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో తీరిక లేక కుటుంబనికి సమయం ఇవ్వలేని వారు ఎంతో మంది ఉన్నారు. అటువంటిది ప్రజల సేవ కోసమే ఉన్నాను అని తల్లిదండ్రుల ఆలోచనా మేరకు నలుగురికి సహాయం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

20 సంవత్సరాలుగా సేవాకార్యక్రమాలు

నేటికాలంలో ప్రజల గురించి ఆలోచించే వారు ఉన్నారా అని ఆలోచన చేస్తే మొదట గుర్తు వచ్చేది ధనపాల్ మాత్రమే. 20 సంవత్సరాలుగా తన తల్లిదండ్రుల పేరుపై ధన్‌పాల్ లక్ష్మీబాయి విట్టలు గుప్తా చారిటబుల్ ట్రస్ట్ నెలకొల్పి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విశ్వహిందూ పరిషత్‌లో అనేక సంవత్సరాలు పనిచేసిన సూర్యనారాయణ బిజెపిలో వచ్చే ముందు ఇన్ని సంవత్సరాలు సేవ చేసినా ఆ సంస్థకి రుణం తీర్చుకోవాలని ఆలోచనతో వారి తల్లిదండ్రుల పేరు మీద నిజామాబాద్ నగర నడి ఒడ్డున విశ్వహిందూ పరిషత్ బిల్డింగ్‌ని నిర్మించి వారికి అందజేశారు. అదేవిధంగా నూతనంగా పెళ్లి చేసుకునే వారికి ట్రస్ట్ ద్వారా పెళ్లి కానుక కార్యక్రమం ప్రారంభించారు. పేదింటి అమ్మాయికి ట్రస్ట్ ద్వారా సహకారం అందించాలనే సదుద్దేశంతో పెద్దన్నగా ఉండాలని ఆలోచనతో పుస్తెలు, మెట్టెలు అందించి వారికి భోజన సౌకర్యం కల్పించి పెళ్లి కానుకద్వారా కార్యక్రమం సాగుతోంది. పేదింటి పిల్లలు విద్యకు దూరం కాకూడదని సూరన్న విద్యా పథకం ప్రారంభించారు. నగరంలో విద్యార్థులను ప్రవేట్ స్కూళ్లలో చేర్పించి తన ట్రస్టు ద్వారా వారికి సేవలు అందిస్తున్నారు. నిజామాబాద్ నగరంలో మంచి నీటి సరఫరా కొరత ఉందని తెలుసుకొని ఉచిత మంచినీటి ట్యాంకర్‌ను ఏర్పాటు చేసి నిజామాబాద్ ప్రజలకు అందించారు. నిజాంబాద్ నగరంలో ఎక్కడ స్వర్గరథాలు లేకుంటే బిజెపి సీనియర్ నాయకులు అప్పటి జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్ చేతుల మీదుగా స్వర్గ రథ ని ప్రారంభించారు. ఐస్ ఫ్రిజ్ శ్మశాన వాటిక లకు అందజేశారు. నిజామాబాద్ నగరంలో ప్రతి ఒక్క దేవాలయానికి తన ట్రస్టు ద్వారా ఏదో ఒక విధంగా సేవలందిస్తున్నారు.

నిజామాబాద్ నగరంలోని కోటగల్లీ ప్రాంతంలో నిర్మిస్తున్న మార్కండేయ గుడికి 11,11,111 రూపాయల చెక్కును అందజేశారు. దుబ్బ పెద్దమ్మ తల్లి ఆలయానికి ఐదు లక్షలు, కంఠేశ్వర్ కురుమ సోదరుల కోరిక మేరకు వారికి ఐదు లక్షలు, నీలకంటేశ్వరాలయానికి రెండు లక్షలు, శివాజీ నగర్ గుడికి రెండు లక్షల 51వేలు ఇచ్చారు. మహేశ్వరి భవన్ లోని గుమస్తా కాలనీ అమ్మవారి ఆలయానికి లక్షా యాభై వేలు అందించారు, ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఆలయానికి తను సేవలందించారు. అందిస్తూనే ఉన్నారు. అందరూ బాగుండాలి.. అందులో నేనుండాలి.. అనే నానుడిని పూర్తిస్థాయిలో నమ్మే వ్యక్తి ధన్పాల్ సూర్యనారాయణ. పేద ప్రజల కోసం నిజామాబాద్ నగర నడిబొడ్డున లోక కళ్యాణార్థం నిర్వహించిన యాగానికి 10 లక్షలు అందించారు. కరోనా సమయంలో నిరుపేదలు కష్టజీవులకు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని ప్రతిరోజు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. అదే విధంగా పేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు అందించారు. ప్రతి డివిజన్‌కు పార్టీలకతీతంగా కార్పొరేటర్లతోనే నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. నిజామాబాద్ నగర ప్రజలు ఇబ్బందుల్లో ఉండకూడదు.. వైద్యానికి డబ్బులు లేకపోతే తన ట్రస్ట్ ద్వారా 24 గంటలు సేవలందిస్తూనే ఉంటారు. విద్య, వైద్యం, దేవాలయాలు, సంరక్షణ తన ధ్యేయంగా అడుగులేస్తూ ప్రజల్లో ఎళ్ళవేలలా అందుబాటులో ఉంటారు. నిజామాబాద్ జిల్లాలో ఎన్నో శివాజీ విగ్రహాలకు తన సహాయ సహకారాలు అందించారు. అర్బన్‌లో శివాజీ విగ్రహాలకు అన్ని తానై నిలబడ్డారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో కనివిని రీతిలో కౌంటర్‌ను ఏర్పాటు చేస్తూ ప్రతి గణేష్ విగ్రహ ఏర్పాటుకు సహకారం, దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ జిల్లాలో అమ్మవారి విగ్రహాలకు ఉచితంగా పట్టు చీరలను ప్రతి సంవత్సరం పంపిణీ చేస్తారు. ప్రజా సమస్యల మీద నిత్యం పోరాటం చేస్తూనే ఉంటారు. భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఆకర్షితులై నమ్ముకున్న సిద్ధాంతం కోసం బూత్ స్థాయి కార్యకర్తలను కూడా కంటికి రెప్పలా కాపాడుకుంటాడు. కార్యకర్తకు ఆపద వచ్చిందంటే ఎప్పుడెప్పుడు తన దగ్గరికి వెళ్ళాలని ఆలోచనతో ఫోన్లో మాట్లాడుతూ వారికి ధైర్యాన్ని నింపుతూనే ఉంటారు. నిజామాబాద్‌తోపాటు మారుమూల ప్రాంతంలో కూడా ధన్పాల్ లక్ష్మీబాయి బిడ్డ సేవలు విస్తరిస్తున్నాయి.

అందరికీ అందుబాటులో ఉంటా

- పదేండ్ల క్రితం కాంగ్రెస్ చేసిన పనులే
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్

ఆమంద్ ప్రవీణ్‌కుమార్. నిజామాబాద్‌సిటీ, నవతెలంగాణ

నగరంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పదేండ్ల క్రితం చేపట్టిన అభివృద్ధే తప్పా.. ప్రజలకు ఉపయోగపడే పనులు జరిగిన దాఖలాలు లేవని తొలి మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్ అన్నారు. ప్రజల కోసం, ప్రజల మధ్య ఉంటూ పని చేస్తున్నానని పదవులు తనకేం కొత్త కావని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ పడేందుకు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో నవతెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విశేషాలు ఆయన మాటల్లో..

ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో..

ప్రజలు ఆదేశిస్తే... ప్రజా సమస్యలకే పోరాటం చేస్తూ... ప్రతి నిరుపేదకు ఎల్లవేళలా నగరంలోనే అందుబాటులో ఉంటాను. అదే విధంగా హై కమాండ్ ఆదేశిస్తే ముందుండి నడుస్తూ ప్రజల మధ్యనే, ప్రజల కోసం పనిచేస్తాను. పదవులు కొత్తేమి కావు. ప్రజల చేతిలో ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ప్రజల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజలకు ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తూ, వారు చెప్పిన పనులను అవినీతి లేకుండా, నిస్వార్థంతో పని చేయాలి. కానీ ఇప్పుడున్న అర్బన్ ఎమ్మెల్యేకు.. ప్రజలను కలిసే సమయం కూడా లేదు. చేపట్టే పనుల్లో అవినీతికి పాల్పడుతూ స్వార్థ బుద్ధితో పనిచేస్తున్నారు. కనీసం వారి దగ్గర పని చేసే వారికి, వారిని నమ్ముకుని ఉన్న కార్యకర్తలు కూడా సంతోషంగా లేని పరిస్థితులు ఉన్నాయి.



ధర్మపురి సంజయ్

కనీసం కార్యకర్తలకు సైతం ఎమ్మెల్యే అందుబాటులో లేడు

ప్రస్తుత ఎమ్మెల్యే అభివృద్ధి పనులను కూడా ఏమాత్రం పట్టించు కోవడం లేదని, ఎమ్మెల్యే కార్యకర్తలకు, ప్రజలకు చేయవల సిన పనుల కోసం, అధికారులకు ఫోన్ చేసిన, అధికారులు ఏసీలోనే ఉంటూ ఏమాత్రం పని పట్టించుకోవడం లేదు. బీఆర్ఎస్‌లో పనిచేస్తున్న కార్యకర్తలు, నాయకులు పలువురు నాతో ఇప్పటికీ టచ్‌లో ఉన్నారు. తరుచూ ఫోన్ చేసి మాట్లాడుతూనే ఉంటారు. వారందరూ మాకు ఎటువంటి పనులు జరగడం లేదని, ప్రభుత్వం ఉందన్న ఒక ఆశతోనే ఈ పార్టీలలో పనిచేయాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారని తెలిపారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

నిజామాబాద్ నగరంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఉందని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూడా లా అండ్ ఆర్డర్‌ని వెంటబెట్టుకుని తిరగలేదని, ఇప్పుడున్న ఎమ్మెల్యే సెక్యూరిటీ లేకుండా ఏమాత్రం ప్రజల మధ్యకు వెళ్లడం లేదు. ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారో అని వాటికి బదులు ఏ విధంగా చెప్పాలో అనే పరిస్థితులలో సంక్షోభంలో ఉన్నారని, పూర్తిగా అధైర్యంతోనే ప్రజల మధ్యలకు వెళ్తున్నారని ఎద్దేవా చేశారు.

మురికివాడలను పట్టని ప్రభుత్వం

నిజామాబాద్ నగరంలో గతంలో ఉన్నటువంటి సుమారు 12 మురికి వాడలు అలాగే ఉన్నాయి. ఏ ఒక్కటి అభివృద్ధి చెందలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధే ఉంది. గత తొమ్మిది సంవత్సరాల క్రితం తెలంగాణ ప్రభుత్వం రాకముందే

మున్సిపల్ కార్యాలయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసింది. దానికి కొద్దిపాటి మెరుగులు దిద్ది ఇప్పుడు ప్రారంభించారు తప్ప, తెలంగాణ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. అంతేకాకుండా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రైనేజీ వ్యవస్థను 80 శాతం వరకు పూర్తి చేసిందని, ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఏమాత్రం చేయలేదని, అందులోను డ్రైనేజీ వ్యవస్థ ఇంకా పూర్తి కాకుండా అదేవిధంగా నేటికీ ఉంది. వాటిని ప్రజలకు అందుబాటులో తెచ్చినప్పుడే పూర్తి అయినట్టుగా పరిగణలోకి వస్తుంది.

ప్రజాసేవకోసం పోటీలో ఉంటా

- ఇప్పుడున్నవాళ్లు రెడీమేడ్ నాయకులు
- ఎల్లారెడ్డి టిడిపి ఇంచార్జ్ దివిటి రాజ్ దాస్

సంతోష్ కుమార్. నవతెలంగాణ, ఎల్లారెడ్డి

విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి ఎన్టీఆర్ హయాంలో టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పని చేశారు. 1998లో తాండూర్ ఎంపీటీసీగా తన భార్యను గెలిపించుకున్నారు 2001లో టిడిపి నుంచి జెడ్పిటిసిగా గెలుపొందారు 2004లో బిజెపి టిడిపి అలయన్స్‌లో భాగంగా ఎల్లారెడ్డి టికెట్ టిడిపికి ఇవ్వడంతో గంప గోవర్ధన్‌కు సపోర్ట్ చేయడం జరిగింది. 2019లో ఇండిపెండెంట్‌గా ఎంపీటీసీగా పోటీ చేసి గెలిచారు. ఇప్పుడు నాగిరెడ్డిపేట్ ఇంచార్జి ఎంపీపీగా కొనసాగుతు న్నారు. మధ్యతరగతి నుండి ఎదిగి అంచలం చలుగా రాజకీయంలో తిరుగులేని నేతగా నాగిరెడ్డిపేట మండలంలో అత్యంత ప్రజాదారణ పొందిన నేతగా కొనసాగుతున్నారు. పార్టీ పెట్టినప్పటి నుంచి టిడిపీలోనే కొనసాగుతున్నాను. ఎప్పుడు తన జేబులో ఎన్టీఆర్ ఫోటో ఉంటుంది. అవకాశం వస్తే ఎల్లారెడ్డి నుంచి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాను. పోచారం ఎత్తు పెంచడం వల్ల ఏ జోన్, బీ జోన్ లకు రెండు పంటలు సాగు అవుతాయి. నాగిరెడ్డిపేట మండలంలో 800 మంది పెన్షన్లు అప్లై చేసుకుంటే 200 మందికి మాత్రమే వచ్చాయి. ఎందుకు రాలేదో ఇప్పటివరకు ప్రభుత్వం నుండి స్పందన లేదు. ప్రభుత్వానికి ఎన్నికలు వస్తేనే పథకాలు గుర్తొస్తాయి. ఎమ్మెల్యేగా అవకాశం వస్తే మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ప్రతి సమస్య తెలిసిన వ్యక్తిగా ఉన్నాను కాబట్టి అందరికీ సమన్యాయం చేస్తాను. ఇప్పుడున్న ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తుంది. ప్రజలు అనుకున్న రీతిలో అభివద్ధి జరగడం లేదు. బీసీలకు బడ్జెట్లో కేటాయింపులు లేవు. ఇప్పుడు అంతా రెడీమేడ్ నాయకులు వచ్చి ప్రజల్లో ఉండి మేము అది చేశాం. ఇది చేస్తాము అంటున్నారు. కానీ వాళ్లకు మధ్యతరగతి కుటుంబాల స్థితిగతులు తెలియవు. ప్రజలు ఆశీర్వాదం ఇస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తాను.



మాట్లాడుతున్న దివిటి రాజ్‌దాస్

సర్వేలన్నీ అనుకూలం

- కరోనా సమయంలో చేసిన సేవలు ప్రజల గుండెల్లో నిలిపాయి
- సాగు ఆధారిత పరిశ్రమలు స్థాపించి స్థానికులకే ఉపాధి కల్పిస్తా
- కాంగ్రెస్ టికెట్ రాకుంటే రెబల్‌గా బరిలో
- నవతెలంగాణతో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ఐటీ సెల్ చైర్మన్ మదన్‌మోహన్‌రావు

మీస మధు. డెస్క్ ఇన్‌చార్జి, నవతెలంగాణ.

'రాష్ట్రంలోనే ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి లేదు. ఇక్కడ మహిళల జనాభా ఎక్కువ. వారికి పని కల్పించే చర్యలు చేపట్టలేదు. తలసరి ఆదాయం తక్కువ. ఇక్కడికి వ్యవసాయ అనుబంధ ఇండస్ట్రీలు తీసుకొచ్చి, ఫూడ్ ప్రాసెస్ యూనిట్లు నెలకొల్పి స్థానికులకు ఉపాధి కల్పించి వారిని జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యం' అని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ కాంగ్రెస్ ఐటీ సెల్ చైర్మన్ మదన్‌మోహన్ రావ్ అన్నారు. ఎల్లారెడ్డి అసెంబ్లీనియోజకవర్గంలో బరిలో నిలవనున్న నేపథ్యంలో నవతెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

జహీరాబాద్ పార్లమెంట్ స్థానం వదిలి.. ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజవర్గంలో బరిలో ఎందుకు దిగుతున్నారు..?

మదన్‌మోహన్ : జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి గత ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయాను. నేను నమ్మిన వాళ్లే నన్ను చివరి నిమిషంలో మోసం చేశారు. దీంతో చాలా తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయాను. కరోనా సమయంలో తాడ్వాయి మండలం ఎర్రపహాడ్‌లో ప్రజలకు సహాయ సహకరాలు అందిస్తున్నప్పుడు వారు ఈసారి ఎల్లారెడ్డి నియోజకర్గం నుంచి పోటీ చేయాలని కోరారు. దీంతో ఇక్కడి నుంచి బరిలో నిలిచేందుకు సిద్ధమైయ్యాను.



మాట్లాడుతున్న మదన్‌మోహన్

ప్రజలకు సేవ చేసేందుకే..

అయితే రాష్ట్రంలో ఎల్లారెడ్డి నియోజకవర్గమే అభివృద్ధిలో వెనుకబాటుకు గురైంది. తలసరి ఆదాయం ఇక్కడే తక్కువ. మహిళల జనాభా ఎక్కువగా ఉన్నా.. వారికి తగ్గ ఉపాధి లేకుండా పోయింది. నివసించేందుకు ఇండ్లు లేక చీరలు అడ్డుపెట్టుకొని జీవిస్తున్నారు. వారికి చేతినిండా పని కల్పించి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవాలి. వ్యవసాయంలో వెనుకుబాటు ఉంది.

నా తండ్రి నాకు ఒకటే మాట చెప్పారు.. జీవితంలో మనం మంచిగుంటే పది మందికి సేవ చేయాలని చెప్పారు. అందుకే సాఫ్ట్‌వేర్ కంపెనీని వదిలి రాజకీయంలోకి వచ్చా. రాజకీయంతో అధికారం వస్తుంది. ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగుతుంది.

సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కారణం..?

ఆపద సమయంలో ఎవరు ఆదుకుంటారో వారిని ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూసు కుంటారు. వారిని జీవితాంతం గుర్తు పెట్టుకుంటారు. కరోనా సమయంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాము. ఇంట్లో వాళ్ల వద్దని వారించినా.. వైద్య మిత్రులు సూచించినా.. బయటకు వచ్చా. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు మనం సంతోషంగా ఉండలేం. ఏదైతే అదైతదని బయటకు వచ్చా.. నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో స్ప్రే చేయించాం. ఉచితంగా 8 అంబులెన్స్‌లు ప్రత్యేకంగా ఏర్పాటు చేశా. 150 వరకు ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌లు అవసరమున్న వారికల్లా ఎప్పటికప్పుడు అందజేశాం. మదన్‌మోహన్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో కరోనా సమయంలో సుమారు 15 వేల మందికి సహాయ సహకరాలు అందజేశాం.

గెలిచిన తర్వాత ఎలా అభివృద్ధి చేస్తారు..?

ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం.. ఎక్కువగా వ్యవసాయాధిరితం. పంటల సాగుకు అనుబంధ ఇండస్ట్రీలు లేకపోవడంతో సాంప్రదాయ పంటలే సాగు చేస్తున్నారు. నేను అధికారంలోకి వచ్చాక.. వాణిజ్య పంటల సాగు పెంచి అందుకు అనుబంధంగా ఫ్యాక్టరీలు తీసుకొస్తా. దీంతో స్థానికులు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రైతులకు ఆదాయం పెరుగుతుంది. యువత కోసం టెక్నాలజీ బేస్డ్ కంపెనీలు తీసుకొస్తా. ఇప్పటికే జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ప్రయివేటు రంగాల్లో ఉపాధి కల్పించిన.

కాంగ్రెస్ జిల్లా కమిటీ నుంచి సపోర్ట్ ఎలా ఉంది..?

ప్రజల నుంచి సహకారం ఉంటే గ్రూప్ రాజకీయాలు చెల్లవ్. జిల్లా కాంగ్రెస్ నుంచి సపోర్ట్ లేకున్నా.. ప్రజల నుంచి సపోర్ట్ ఉంది. నాకు అనుకూలంగా ఉన్నారని పలువురు కాంగ్రెస్ మండల అధ్యక్షులను తొలగించారు. ఈ విషయమై రాష్ట్ర కేంద్రానికి ఫిర్యాదు చేశా. ప్రస్తుతం హోల్డ్‌లో పెట్టారు. నన్ను వ్యక్తిగతంగా అభిమానించే వారు ఎక్కువగా నా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.

ప్రస్తుతం ఎమ్మెల్యే.. కాంగ్రెస్‌లో గెలిచి పార్టీ మారారు. మీరు గెలిచిన తర్వాత పార్టీ మారుతారా..?

డబ్బు కోసం పార్టీలు మారుతారు. నాకు ఆ అవసరం లేదు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉన్నాయి. సరిపడా ఆస్తులు ఉన్నాయి. కాబట్టి నాకు డబ్బు మీద వ్యామోహం లేదు. గత ఎమ్మెల్యే 30 కోట్లరూపాయలకు అమ్ముడుపోయిండు. మా మామ ఎర్రబెల్లి దయాకర్‌రావు బీఆర్ఎస్‌లో ఉన్నా.. ఆయనతో నాకు రాజకీయపరంగా, ఆర్థిక పరంగా ఎలాంటి అనుబంధం లేదు.

టికెట్ రాకపోతే.. భవిష్యత్ కార్యాచరణ..?

ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు నేను బరిలో నిలబడాలని కోరుతున్నారు. సర్వేలన్నీ నాకు అనుకూలంగా ఉన్నాయి. కాంగ్రెస్ కూడా గెలుపు గుర్రాలకే టికెట్ ఇస్తామని మొదటి నుంచి చెప్తుంది. నాకు ఖచ్చితంగా టికెట్ వస్తదని ఆశిస్తున్నా. ఒక వేళ టికెట్ రాకుండా స్వతంత్ర అభ్యర్థిగా అయినా బరిలో దిగుతా.

నగరమంతా మీద మెరుగులే

- అభివృద్ధి శూన్యం
- టిడిపి పార్లమెంటు ఇంచార్జ్ దేగం యాదాగౌడ్

ఆమంద్ ప్రవీణ్, నవతెలంగాణ, నిజామాబాద్‌సిటీ

నగరమంతా మీద మెరుగు లోపల పురుగు అన్నట్టుగా ఉందని నిజాంబాద్ టిడిపి పార్లమెంటు ఇంచార్జ్ దేగం యాదాగౌడ్ ఎద్దేవా చేశారు. నవ తెలంగాణ ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఏ మూలన చూసిన అభివద్ధి శూన్యం. మాటలు చెప్తున్నారు కానీ ఎక్కడా కనిపించడం లేదు. మెయిన్ రోడ్లలోనే రోడ్లు వేశారు, డివైడర్లు కట్టారు. పూల మొక్కలు పెట్టారు. సెంట్రల్ లైటింగ్‌కు మెరుగులు అద్దె లైట్లు అలంకరించారు తప్ప.. ఏమాత్రం అభివద్ధి లేదు. ఇందులో ఎటువంటి సంశయం లేదంటూ బీఆర్ఎస్ పార్టీ ఏమాత్రం అభివద్ధి చేయలేదు. నగరం అభివద్ధి చేస్తాం అంటున్నారే తప్ప చేయడం లేదు. వ్యక్తులను అభివద్ధి చేస్తూ బీఆర్ఎస్ పార్టీలో పనిచేసే కార్యకర్తలకు ఆరోగ్యపరంగా వచ్చే సమస్యలకు ఎల్ఓసీలను ఇస్తూ, కల్యాణ లక్ష్మి అందజేస్తున్నారని అన్నారు. అవినీతిని మాత్రమే ప్రోత్సహిస్తున్నారని, అభివద్ధి ఏమీ లేదని తెలిపారు. గతంలో ప్రజలకు ప్రభుత్వాలు ఇచ్చిన ప్లాట్లలో కూడా కనీసం ఏ ఒక్కరికి ఇంటి నిర్మించుకోవడానికి డబ్బులు చెల్లించలేదని, ఓటర్లను ఆకట్టుకునే పథకాలే తప్ప అభివద్ధి అనే పదాన్ని ఆమడ దూరంలో ఉన్నారని అన్నారు. నగరంలో ఏర్పాటుచేసిన మ్యానువల్ హోల్స్‌కు పూర్తిగా రోడ్లు వేయకుండా సక్రమ పద్ధతిలో ఏర్పరచకుండా అలాగే ఇష్టం వచ్చినట్టుగా మ్యానువల్ హోల్స్‌ని రోడ్డుకు ఎత్తుగా ఉన్నాయని అన్నారు. ఏ ఒక్కరు ప్రశ్నించిన వారికి జవాబు చెప్పే పరిస్థితుల్లో లేరని, అడిగిన వారిని హింసిస్తూ హింసలకు గురి చేస్తున్నారని అన్నారు. ఇంతవరకు ఇటువంటి ప్రభుత్వాలని గతంలో ఎప్పుడూ చూడలేదని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనూ పేరు గొప్ప ఊరు దిబ్బ అనే విధంగా ఉందని, ముందరే అద్దాలమేడ రోగులకు సక్రమమైన సౌకర్యాలు, వసతులు లేవని తెలిపారు. ఒక రోగి ఒక వ్యాధితో ఇబ్బంది పడుతూ వెళ్తుంటే, అక్కడికి వెళ్ళిన తర్వాత ఇంకా కొన్ని వ్యాధులను మూటగట్టుకులా పరిస్థితి ఉందని ఆరోపించారు.



మాట్లాడుతున్న యాదాగౌడ్

ఎల్లారెడ్డి బరిలో ఓయు నేత

- టీజేఎస్ బరిలో నిజ్జన రమేశ్
- తెలంగాణ ఉద్యమంలో క్రీయాశీలక పాత్ర
- ప్రత్యేక రాష్ట్రంలోనూ ఎన్నో పోరాటాలు

నియోజకవర్గ పరిధిలోని లింగంపేట్ మండలం కన్నపూర్ గ్రామానికి చెందిన ఉద్యమ నేత నిజ్జన రమేష్ వచ్చే ఎన్నికల్లో ఎల్లారెడ్డి బరిలో నిలువనున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. టీజేఎస్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి నిజ్జన రమేష్ రాజకీయ ప్రస్థానంపై నవతెలంగాణ నియోజకవర్గ స్పెషల్‌లో ప్రత్యేక కథనం.





కోదండరామ్‌తో కలిసి నష్టపోయిన పంటను పరిశీలిస్తున్న నిజ్జన రమేష్

సంతోష్‌కుమార్, ఎల్లారెడ్డి, నవతెలంగాణ

విద్యాభ్యాసం..

జన్మించిన విద్యార్థి నాయకులు లింగంపేట్ మండల కేంద్రంలో ఇంటర్ పూర్తి చేశారు. అప్పుడే 10వ తరగతిలో విద్యార్థి ఉద్యమంలోకి అడుగుపెట్టారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్తి చేశారు. క్రియాశీలకంగా విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తున్న తరుణంలో కేసులు నమోదయ్యాయి. కామారెడ్డి సబ్ జైల్‌లో జైలు జీవితం అనుభవించారు.

విద్యార్థిగా ప్రస్థానం..

ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని జూనియర్ డిగ్రీ విద్యాసంస్థలు స్థాపించాలని ఎన్నో కార్యక్రమాలు చేశారు. 2003 నుంచి విద్యార్థి నాయకుడిగా వివిధ రూపాలలో పోరాటాలు చేస్తున్నారు. నమ్మిన సిద్ధాంతం పేద వర్గాలు విద్యాపరంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని లక్ష్యంగా పనిచేశారు. 2008లో ఉస్మానియా యూనివర్సిటీలో అడుగుపెట్టారు. ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్‌లో ఎంఏ బీఈడీ, ఎంఏ బీసీజే, పీహెచ్‌డీ పూర్తి చేస్తున్న తరుణంలో 2009లో కేసీఆర్ దీక్షతో ఉవ్వెత్తున తెలంగాణ ఉద్యమం ప్రారంభమయ్యింది. అప్పటికే విద్యార్థి ఉద్యమంలో ఉన్న రమేష్ తెలంగాణ ఉద్యమంలోకి అడుగుపెట్టారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో ఓయూ జేఏసీ అధ్యక్షులుగా ఉంటూ తెలంగాణ రావాలని కొట్లాడితే 135కుపైగా కేసులు నమోదయ్యాయి. తెలంగాణ కోసం పలు దఫాలుగా 72 రోజులు జైలు జీవితం అనుభవించారు. విద్యార్థి నాయకులు ఎమ్మెల్యే బాల్క సుమన్, రాజారాం యాదవ్, అల్లుడు జగన్, కల్లెట్లపల్లి వెంకట్, తూము నవీన్ యాదవ్, మల్కాజ్‌గిరి ఖాళీశ్, పాలిప్ దిలీప్, రాంనగర్ మాధవ్, నిఖిల్ కలిసి 2010లో చర్లపల్లి జైలులో ఉన్నప్పుడు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. 2010 జనవరి నుంచి ఫిబ్రవరిలో 25 రోజులు యూనివర్సిటీలో ఓయూ నుండి కెయూ వరకు విద్యార్థులం 1000 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. 2010లో తెలంగాణ రాష్ట్రం కోసం 12 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తే ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఓయూ విద్యార్థి జేఏసీగా ఇంచార్జ్‌గా ఉండి ప్రతి పల్లె తిరిగి ప్రజలను చైతన్యం చేశారు. తెలంగాణ వాదాన్ని గెలిపించడం కోసం కృషి చేశారు. 2010లో సకల జనుల సమ్మె సమయంలో ఢిల్లీకి వెళ్లి కేసీఆర్‌తో పాటు కేసీఆర్ ఇంట్లోనే ఉన్నారు. 2010 ఓయూలో విద్యార్థి మహా గర్జనలో పాల్గొన్నారు. 2010లో ఓయూ జెఏసి ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ముందు ఆత్మగౌరవ సభ నిర్వహించారు. దానికి రమేష్ సభ అధ్యక్షత వ్యవహరించారు. 2011లో కామారెడ్డి ఎమ్మెల్యే రాజీనామా చేస్తే తెలంగాణ వాదంను గెలిపించాలని కామారెడ్డిలో నియోజకవర్గ పరిధిలోని ఓయూ విద్యార్థి జెఏసి ఇంచార్జ్‌గా ఉండి విద్యార్థులతో తెలంగాణ వాదం గెలిపించాలని గడపగడపకు తిరిగి ప్రచారం చేశారు. అప్పుడు ఈ ఎన్నికల ఇంచార్జ్‌గా కెటిఆర్ ఉన్నారు. అప్పటి నుండి కెటిఆర్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2012 అసెంబ్లీ ముట్టడిలో ఉన్నప్పుడే సిరిపురం యాదయ్య వారి ముందే పెట్రోల్ పోసుకొని నిప్పటించుకున్నారు. ఈటల రాజేందర్, బిజేపీ నుండి దత్తాత్రేయ, ప్రొఫెసర్ కోదండరామ్, శ్రీనివాస్‌గౌడ్, రసమయి బాలకిషన్ హాజరయ్యారు. 2012లో విద్యార్థి సంఘాన్ని స్థాపించారు. అప్పుడు ప్రొఫెసర్ కోదండరామ్, ఎంఎల్‌సి కవిత, మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, అద్దంకి దయాకర్ హాజరయ్యారు. దీక్షకు మద్దతుగా సురవరం సుధాకర్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరామ్, నాగం జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రసమయి బాలకిషన్, బీజేపీ నాయకులు వేదిరే శ్రీరామ్ హాజరయ్యారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం హెూంమంత్రి సుశీల్ కుమార్ షిండే నేతృత్వంలో తెలంగాణ అఖిలపక్ష పార్టీల మీటింగ్ ఏర్పాటు చేశారు. పార్లమెంట్ నార్త్ బ్లాక్ ముందు ధర్నా చేశారు. ఢిల్లీలో అరెస్ట్ చేస్తే మందీర్ మార్గ్ పోలీసు స్టేషన్‌లో ఉన్నారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం సైతం ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 2016లో అమరవీరుల స్ఫూర్తి యాత్ర ప్రొఫెసర్ కోదండరామ్ తెలంగాణ రాష్ట్రం మొత్తం తిరుగుతున్న తరుణంలో కామారెడ్డి జిల్లాకు వస్తే ఈ యాత్రకు ఉమ్మడి జిల్లా ఇంచార్జ్‌గా ఉన్నారు. అలాగే 2018లో తెలంగాణ జన సమితి పార్టీ ప్రొఫెసర్ కోదండరామ్ స్థాపిస్తే టిజెఎస్ పార్టీలో విద్యార్థి విభాగంకు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. 2021 వరకు కొనసాగారు.

ఇక ప్రొఫెసర్ కోదండరామ్ ఆశీస్సులతో అంబర్‌పేట్ నియోజకవర్గం హైదరాబాద్‌లో మహాకూటమి అభ్యర్థిగా తెలంగాణ జన సమితి పార్టీ నుండి ఎమ్మెల్యేగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై (కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ పార్టీలు బలపరిచిన) పోటీ చేశారు. మన ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయాలని గిట్టుబాటు ధరలు ఇవ్వాలని మన ప్రాంతంలో కొనుగోలు కేంద్రాలు తిరిగారు. వడ్లను కొనుగోలు చేయాలని రైతు రక్షణ యాత్ర చేశారు. ఎల్లారెడ్డిలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బూమ్‌పల్లి, మోతె, కటేవాడి, పోచారం వరకు ఉన్న అన్ని ప్రాజెక్టులను కలుపుతూ గోదావరి జల సాధన యాత్రను నిర్వహించారు.

టికెట్ వస్తుందా..?

ఒక వేళ కాంగ్రెస్‌తో పొత్తు ఉంటే ఈ బీసీ నాయకుడికి టికెట్ వరించనుందా ? లేదా ? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక వేళ టికెట్ వస్తే అన్ని అనుకూల వాతావరణం ఈ విద్యార్థి ఉద్యమ నేత రమేష్‌తో జెఏసి నాయకులు, విద్యార్థి నాయకులు, మేధావులు పేదవర్గాలు కలిసి వస్తారని చెప్తున్నారు.

వ్యవసాయ కుటుంబం నుంచి

రాజకీయాల్లోకి..

మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన బైండ్ల పోచన్న వ్యవసాయ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఆయన ఆ పార్టీ విధానాలు నచ్చక గతంలోనే బీజేపీలో చేరారు. ప్రస్తుతం బీజేపీ ఓబీసీ రాష్ట్ర నాయకులుగా బైండ్ల పోచన్న కొనసాగుతున్నారు.



పల్లెపల్లెకూ బీజేపీ.. ఇంటింటికీ ఓబీసీ కార్యక్రమంలో బైండ్ల పోచన్న

- తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న బైండ్ల పోచన్న
- బీఆర్ఎస్ విధానాలు నచ్చక బీజేపీలోకి

సంతోస్‌కుమార్, ఎల్లారెడ్డి నవతెలంగాణ

మండలంలోని వెల్లుట్ల గ్రామంలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు 8 నుంచి 12వ తరగతి వరకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉండి విద్యనభ్యసించారు. బాన్సువాడలో డిగ్రీ పూర్తి చేశారు.


ప్రయివేటు ఉద్యోగిగా..

ప్రయివేటు ఉద్యోగిగా ఉంటూ 2008లో కెటిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. 2012లో సాగరహారం, చలో అసెంబ్లీ ముట్టడి, మిలియన్ మార్చ్‌లో కెటీఆర్, బొంతు రామ్మోహన్‌తో కలిసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు.

రాజకీయ ప్రస్థానం..

2012లో తెలంగాణ ఔట్ డోర్ మీడియా ప్రెసిడెంట్ బైండ్ల పోచన్న గౌరవ అధ్యక్షుడిగా కేటీఆర్ కొనసాగించారు. జీహెచ్‌ఎంసిలో, ఐఅండ్‌పీఆర్ ప్రకటనల సభ్యత్వంలో ఆంధ్ర పెత్తందారుల వల్ల తెలంగాణ వాళ్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కెటిఆర్ ముఖ్య అనుచరిడిగా ఉండి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ వచ్చాక కూడా మళ్లీ ఆంధ్ర పెత్తందారుల వ్యవస్థ నచ్చక అప్పటి టీఆర్ఎస్ ప్రస్తుత బీఆర్ఎస్‌కు చాలా దూరంగా ఉన్నారు. ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బిసి వర్గం నుండి బలమైన నేతగా గుర్తింపు పొందారు. ఎల్లారెడ్డి మండలం పల్లె పల్లెకు ఓబీసీ ఇంటి ఇంటికి బీజేపీ కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ మధ్య కాలంలో మండల కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలు ప్రారంభించారు. పలువురి పేదవారికి ఆపదలో తన వంతు సహాయం చేస్తూ ప్రజల్లో నిత్యం వుంటూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమంలో చాలా కార్యక్రమాలు నిర్వహించారు. ఓబీసీ ఆత్మీయ సమ్మేళనంలో ఓబీసీ కార్యవర్గ సభ్యుడు బైండ్ల పోచన్న ఆధ్వర్యంలో వాహనాలు పెట్టి కార్యకర్తలు తరలించారు. ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న బైండ్ల పోచన్నకు ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా ముదిరాజ్‌లు ఉండటం కలిసివచ్చే అంశం.

గత పాలకులతో వెనుకబడింది



గత పాలకుల వల్ల ఎల్లారెడ్డి ఎంతో వెనుకబడింది. నేను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చాను. విద్యార్థి దశ నుంచి ఉద్యమంలో పాల్గొన్న నాకు ఎల్లారెడ్డి నుండి బీజేపీ నుండి ఎమ్మెల్యే టికెట్ వస్తే గ్రామాల అభివృద్ధి చేస్తా. డబుల్ ఇంజన్ ప్రభుత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని అన్ని రంగాల్లో అభివృద్ధికి తనవంతు కృషి చేస్తా. భూమ్‌పల్లి ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం. **- ఓబీసీ బీజేపీ రాష్ట్ర నాయకులు బైండ్ల పోచన్న**

c m y k

మహిళల ఓట్లే కీలకం

- ఎల్లారెడ్డి నియోజవకర్గంలో బీసీల జనాభే ఎక్కువ
- ప్రత్యేక రాష్ట్రమొచ్చాక బీఆర్ఎస్ గెలుపు
- 2018లో కాంగ్రెస్ విజయం

కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో మహిళల ఓట్లే కీలకం కానున్నాయి. ఈ నియోజకవర్గంలో పురుషుల కంటే మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. అలాగే కులాల పరంగా చూసుకుంటే బీసీ జనాభా ఎక్కువగా ఉంది. అయితే ఈ నియోజవకర్గంలో ప్రత్యేక రాష్ట్రమొచ్చాక అప్పటి టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) గెలుపొందగా.. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీచేసిన అభ్యర్థి జాజాల సురేందర్ గెలుపొంది.. అనంతరం బీఆర్ఎస్‌లోకి వెళ్లారు. అయితే వచ్చే ఎన్నికల నేపథ్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ముఖచిత్రంపై నవతెలంగాణ ప్రత్యేక కథనం.

తిరుపతిరెడ్డి, రామారెడ్డి-నవతెలంగాణ

కామారెడ్డి జిల్లాలోని 4 శాసనసభ నియోజకవర్గాలలో ఎల్లారెడ్డి శాసనసభ నియోజకవర్గం ఒకటి. 1962లో ఏర్పడిన ఎల్లారెడ్డి నియోజకవర్గం మొదట కామారెడ్డితో కలిసి ఉమ్మడి నియోజకవర్గంగా ఉండేది. అప్పుడు ఈ స్థానం ఎస్సీకి రిజర్వు చేయబడింది. 1978 ఎన్నికల్లో ఎల్లారెడ్డి అసెంబ్లీస్థానం ఎస్సీ రిజర్వేషన్ నుంచి జనరల్‌కు మారింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 102 గ్రామాలు, 35 గిరిజన తండాల పరిధిలో 2 లక్షల 14 వేల 15 మంది ఓటర్లు ఉండగా, పురుషులు లక్ష 3 వేల 166 మంది ఉండగా, లక్ష 10 వేల 864 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 65 శాతం బీసీలు, 15శాతం ఎస్టీలు, 10 శాతం ఎస్సీలు, 10 శాతం ఇతరులు ఉన్నారు. 1962లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన టి.ఎన్ సదాలక్ష్మి రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జే ఈశ్వరి బాయిపై 3987 ఓట్లతో గెలుపొందారు. 1967లో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి పోటీ చేసిన జె.ఈశ్వరిభాయ్, కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన టి.ఎన్.సదాలక్ష్మిపై 4443 ఓట్లతో గెలుపొందారు. 1972లో జరిగిన ఎలక్షన్లో తెలంగాణ ప్రజా సమితి పార్టీపై పోటీ చేసిన ఈశ్వరి భాయ్ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్ ఎల్లయ్యపై 1372 ఓట్లతో గెలుపొందారు. 1978లో జరిగిన ఎన్నికల్లో టి.బాలగౌడ్ ఇందిరా కాంగ్రెస్ నుండి సమీప జనతా పార్టీ అభ్యర్థి వి.వెంకట రమణరెడ్డిపై 25310 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, 1983లో కిషన్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.బాలగౌడ్‌పై 7726 ఓట్లతో గెలుపొందారు. 1987లో టిడిపి అభ్యర్థి వై.శ్రీనివాస్ రెడ్డి సమీప కాంగ్రెస్ అభ్యర్థి కాసాల కేశవరెడ్డిపై 13028 ఓట్లతో గెలుపొందారు. 1989లో టిడిపి నుండి నేరెళ్ల ఆంజనేయులు సమీప స్వతంత్ర అభ్యర్థి కిషన్ రెడ్డిపై 1716 ఓట్లతో గెలుపొందారు. 1994లో నేరెళ్ల ఆంజనే యులు సమీప స్వతంత్ర అభ్యర్థిగా కిషన్‌రెడ్డిపై 15707 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1999లో నేరెళ్ల ఆంజనేయులు టిడిపి నుండి సమీప కాంగ్రెస్ అభ్యర్థి బి జనార్ధన్‌గౌడ్‌పై 1317 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2004లో తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి సమీప కాంగ్రెస్ అభ్యర్థి జనార్దన్‌గౌడ్‌పై 10267 ఓట్లతో గెలుపొందారు. 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రవీందర్‌రెడ్డిపై జనార్దన్‌గౌడ్ 12,345 ఓట్లతో గెలుపొందారు.



ఎల్లారెడ్డి ముఖచిత్రం

2009లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి సమీప కాంగ్రెస్ అభ్యర్థి జనార్దన్‌గౌడ్‌పై 36,859 ఓట్లతో గెలుపొందారు. 2010 ఉప ఎన్నికల్లో సమీప కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీపై టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి 37,662 ఓట్లతో గెలుపొందారు. 2014లో జరిగిన ఎన్నికల్లో ఏనుగు రవీందర్‌రెడ్డి టిఆర్ఎస్ నుండి సమీప కాంగ్రెస్ అభ్యర్థి జాజాల సురేందర్‌పై 24,009 ఓట్లతో గెలుపొందారు. 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జాజాల సురేందర్ సమీప బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డిపై 35148 ఓట్లతో గెలుపొందారు.

ప్రజా సేవలో సుభాష్‌రెడ్డి..


రేవంత్‌రెడ్డితో పాదయాత్రలో వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి

చిమల్‌వార్ శ్రీనివాస్, గాంధారి, నవతెలంగాణ

ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి నిత్యం ప్రజా సేవకే అంకితమవుతున్నారు. అందులో భాగంగా ఆయన ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.

రాజకీయ నేపథ్యం..

2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకున్నా కార్యకర్తల అభిప్రాయం మేరకు ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసికార్యకర్తల విన్నపం మేరకు విత్ డ్రా చేసుకొని సురేందర్‌కు సపోర్ట్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

ఇటీవల హత్‌సేహాత్ జోడో డోర్ టు డోర్ 180 గ్రామాలలో చేపట్టారు. విద్యార్థి నిరుద్యోగ గర్జన ధర్నా, బహిరంగ సభ చేపట్టారు. మన ఊరు మన పోరు 80,000 మందితో భారీ బహిరంగ సభను ఎల్లారెడ్డి పట్టణంలో నిర్వహించారు. కల్లాలలోకి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం తీసుకొని ప్రతి రైతును కలిశారు. రచ్చబండ ద్వారా 170 గ్రామాలలో ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. దళిత గిరి జన దండోరా కార్యక్రమంలో దళితుల సమస్యలు తెలుసుకున్నారు. అలాగే గాంధారి మండలంలో రైతుధర్నాను చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు నల్ల చట్టాలపై నియోజకవర్గం మొత్తం నిరసనలు, ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి సంతకాల సేకరణ చేపట్టారు. పోడు భూముల సమస్యలపై గిరిజనులకు మద్దతుగా పోరాటాలు చేపడుతున్నారు. ఇవే కాక అనునిత్యం నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సుభాష్‌రెడ్డి స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవాకార్యక్రమాలు సైతం చేపడుతున్నారు.

అందులో భాగంగా వికలాం గులకు, వృద్ధులకు, మహిళలకు రెండు ఉచిత బస్సు సర్వీసులు నడుపుతున్నారు. గత రెండు సంవత్సరాల నుండి గ్రామ గ్రామాలకు సంచార వైద్యశాల వెళ్లి ప్రజలకు ఉచిత వైద్యం, పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. నిరుపేదలకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం చేపడుతున్నారు. కరోనా కష్ట కాలంలో ఎంతోమంది నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీతో పాటు పిపి కిట్లు పంపిణీ చేశారు.

ప్రజలే 'నా బలం.. బలగం'

- కార్పొరేట్ వైద్యం కోసం వంద పడకల ఆసుపత్రి
- ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్

దాసరి సాయికుమార్
నవతెలంగాణ, లింగంపేట్

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలే నా బలం.. బలగం అని ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్ అన్నారు. నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నానన్నారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇచ్చి నన్ను గెలిపించారని వారి రుణాన్ని తీర్చుకుంటానన్నారు. వారి సేవలను ఎప్పుడు మర్చిపోబోనని స్పష్టం చేశారు. పార్టీల కతీతంగా ప్రయివేట్ ఆసుపత్రిలో రోగాల బారిన పడిన వారికి అండగా ఉండి భరోసా ఇవ్వడం ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఎల్‌వోసిలు అందించి వారికి అండగా నిలుస్తున్నానన్నారు.

నియోజకవర్గ ప్రజలు గత ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించి 35 వేల మెజార్టీతో గెలిపించారని తెలిపారు. తెలంగాణలో రాష్ట్రంలో నియోజకవర్గం పేరు చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ప్రమాదవశాత్తు ప్రమాదాలు అనారోగ్యంతో బాధపడుతున్న హైదరాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ప్రాంతాల్లోని కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి జిల్లాలో ఎక్కువ సంఖ్యలో ఎల్వోసీలు, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులు అందజేశామన్నారు. 2001 తెలంగాణ మలిదశ ఉద్యమంలో గులాబీ జెండా నియోజకవర్గంలో మోసింది మనమేనని తెలిపారు. గ్రామ గ్రామాన తెలంగాణ పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. అసలైన ఉద్యమ కారుడిని నేనే అని ఆయన అన్నారు. "ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మారుమూల గిరిజన ప్రాంతాలు అధికంగా ఉండడంతో ప్రజలు రోగాల బారిన పడితే కామారెడ్డి హైదరాబాద్ నిజామాబాద్ ప్రాంతాలకు వైద్యం కోసం వెళ్లాల్సి వచ్చేది. దాన్ని దృష్టిలో ఉంచుకొని కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ఎల్లారెడ్డి పట్టణంలో 15 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రి పనులు చేపడుతున్నాం. అదేవిధంగా ఎల్లారెడ్డి పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ రెండు కోట్ల రూపాయలతో మార్కెట్ సముదాయాన్ని ఏర్పాటు చేశాం. గత పాలకులు హయాంలో నిర్మాణం చేపట్టిన బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో నాలుగు కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో నూతన బస్టాండ్ నిర్మాణం పనులు కొనసాగుతూనే ఉన్నాయి. ఎల్లారెడ్డి పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్‌గా మార్చడానికి పది కోట్ల రూపాయల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయి. సుందరీకరణ చేపడుతున్నాం. 25 కోట్లతో మున్సిపల్ కేంద్రంలో మురికి కాలువలు సిసి రోడ్లు కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టాం. 10 లక్షల రూపాయల వ్యయంతో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేశాం. లింగంపేట్ మండల కేంద్రంలో 45 లక్షల రూపాయలతో నూతనంగా బస్టాండ్ నిర్మాణం చేపట్టాం. ఎక్కపల్లి సజ్జనపల్లి మీదుగా రైతులకు రాకపోకలు విస్తరించినందుకు పెద్దవాగుపై పోల్కంపేట వరకు పది కోట్ల రూపాయల వ్యయంతో రోడ్ నిర్మాణం పనులు చేపడుతున్నాం. పార్టీలకతీతంగా అభివృద్ధి చేయడమే నా ధ్యేయం. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నా. అందుకే నియోజకవర్గ ప్రజలు నా బలగం నా బలం." అని ఎమ్మెల్యే జాజాల సురేందర్ తెలిపారు.


అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

ప్రజాసమస్యలు పరిష్కరించే వారికే పట్టం

- పసుపు బోర్డు, విమానాశ్రయం, షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని విస్మరించిన పాలకులు
- ప్రస్తుత పరిస్థితులలో అన్ని పార్టీలు పోటాపోటీగా ఉన్నాయి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు

బి.రాజు. కంఠేశ్వర్, నవతెలంగాణ.

ప్రధాన శక్తులతో కలిసి మతతత్వ పార్టీలను ఓడిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మూడు పార్టీలు గట్టిగా పోటీ పడనున్నాయని, అయితే ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి తమ పనులను తాము చేసుకుంటూ తమ పార్టీల బలం చూపించుకుంటున్నారని అన్నారు. సమస్యలు పరిష్కరించే వారికే ప్రజలు పట్టం కడతారని అన్నారు. నవతెలంగాణకు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రజల సమస్యలు పట్టించుకోకుండా తమ పార్టీ అభ్యర్థులను పేర్లను ప్రకటిస్తూ తాము చేస్తున్న ఆర్భాటం సరైన పద్ధతి కాదని ప్రజల సమస్యలను పట్టించుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఎన్నికల సమయంలో నిజామాబాద్ నియోజకవర్గం నుంచి గెలిచిన ఎంపీ ధర్మపురి అరవింద్, నిజామాబాద్‌లోని మొదటగా 100 రూపాయల బాండ్ పేపర్ రాసి పసుపు బోర్డును తెస్తానని చెప్పి ఇప్పటివరకు తీసుకురాకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అదేవిధంగా విమానాశ్రయాన్ని తీసుకువస్తామని ఇప్పటివరకు తెచ్చిందేంలేదని అలాగే కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఎంపీ అరవింద్ మెట్పల్లి నుండి నిజామాబాద్ బోధన్ వరకు పాదయాత్ర చేసిన విషయం తెలిసిందే. అయినా ఉపయోగం



మాట్లాడుతున్న రమేశ్‌బాబు

ఏమి లేదని వారు చేపడుతున్న కార్యచరణ సరైన పద్ధతిలో లేదని ప్రజలు పడుతున్న అలాగే షుగర్ ఫ్యాక్టరీ పై ఆధారపడ్డ వారి కుటుంబాల పరిస్థితిని పట్టించుకోని బిజెపి ఎంపీ కేవలం ప్రభుత్వాలపై మనుషులను టార్గెట్ చేస్తూ నిందిస్తూ సోషల్ మీడియాలో వైరల్ చేసుకుంటూ ఉండడం అదొక్కటే పనిగా పెట్టుకున్నారని అన్నారు.

కార్మికుల పట్ల గాని ప్రజల పట్ల గాని ప్రజల సమస్యల పట్ల గాని ఎలాంటి పట్టింపు తనకు లేదని అన్నారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ యూనివర్సిటీకి నిధులు కేటాయించలేరని అన్నారు. విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉందని ఏ రంగం కూడా సరిగా అభివృద్ధి చెందలేదని పారిశ్రామికంగా కూడా వచ్చిందేమీ లేదన్నారు.

మంచి రిజర్వాయర్ కింద ఉన్నటువంటి గిరిజనుల పోడు భూములు ద్వారా వారు జీవనం కొనసాగిస్తుంటే దానిని కూడా గిరిజనులకు దక్కకుండా చేస్తున్నారని అందుకోసం సిపిఎం ప్రభుత్వాలకు అనుగుణంగా ఉద్యమాలు చేస్తుంటే అరెస్టు చేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా నిజామాబాద్ లో సాగు భూముల విషయంలో కూడా రైతులకు నష్టం జరుగుతుందని మండిపడ్డారు.

దీనిని బట్టి చూస్తే ప్రస్తుత పరిస్థితులలో నిజామాబాద్ జిల్లాలో ప్రజలు బిఆర్ఎస్ వైపే చూస్తున్నారని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ కోసం సిపిఎం పార్టీ ఉద్యమాలు చేసిందని అలాగే పేదలకు మాత్రం ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ అందలేదని ఒక నిజామాబాద్ నగరమే కాకుండా జిల్లా వ్యాప్తంగా కార్మికుల కోసం అనేక ఉద్యమాలు సిపిఎం పార్టీ చేస్తుంటే అణిచివేసేందుకే ప్రయత్నాలు జరిగాయని ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మాత్రం ఎవరూ పట్టించుకోకపోవడం భావ్యం కాదన్నారు.

ప్రారంభించకుండానే వెలిగిన సెంట్రల్ లైటింగ్

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి సెంట్రల్ లైటింగ్ ప్రారంభించ కుండానే గణేష్ నిమజ్జనంలో వెలగడంతో భక్తులు సంబర పడగా ప్రజాప్రతినిధులు, అధికారులు గురువారం అవాక్కయారు. గత పది రోజుల క్రితమే ఎమ్మెల్యే షకీల్ అమీర్ ప్రారంభించాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల ప్రోగ్రాం రద్దయింది. గణేష్ నిమజ్జన శోభాయాత్రలో సెంట్రల్ లైటింగ్ వెలగడంతో ప్రజా ప్రతినిధులు అధికారులను ప్రశ్నించగా వారు సైతం ఆశ్చర్యపోయారు. వెంటనే సిబ్బందితో సెంట్రల్ లైటింగ్ ఆఫ్ చేయించారు.



వెలుగుతున్న సెంట్రల్ లైటింగ్

56వ రోజుకు నిజాం షుగర్స్ కార్మికుల దీక్షలు

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ నిజాం షుగర్స్ కార్మికులు చేపడుతున్న దీక్షలు శుక్రవారం నాటికి 56వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో కార్మికులు షేక్ మొయినుద్దీన్, అన్వర్మియా కూర్చున్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తొమ్మిదేళ్లుగా వేతనాలు లేక కార్మికులు రోడ్డున పడ్డారని సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా వేతనాలు లేక కార్మికులు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. కార్మికుల నాగేశ్వరరావు, నయిముద్దీన్, భావన, ఋషి, నజీర్, శ్రీనివాస్, రఘునాథ్ పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న కార్మికులు

దళిత బిడ్డల మానప్రాణాలకు లెక్కలేదా..?

- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలి
- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి
- ప్రభుత్వం వెంటనే 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి



ర్యాలీ చేపట్టిన గ్రామస్తులు



జాతీయ రహదారిపై రాస్తారోకో

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రన్ పల్లి మండల కేంద్రంలో దళిత యువతి తేజశ్రీ దారుణ హత్యను నిరసిస్తూ సీపీఐ(ఎం) బిఎస్‌పి, ఎమ్మార్పీఎస్, మహిళ సంఘాలు,యువజన సంఘాలు,దళిత సంఘాలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించాయి. తదనంతరం జాతీయ రహదారి 44పై బైటాయించారు. అలాగే బస్టాండ్ నందు బయటయించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ఫ్రాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితున్ని కఠినంగా శిక్షించే విషయంలో ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదని అన్నారు. దేశంలో రాష్ట్రంలో పేద దళిత వర్గాల బిడ్డల హత్యలు మానభంగాలు జరుగుతున్నా పాలకులు ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. గతంలో ప్రియాంక రెడ్డి హత్య విషయంలో నిందితులను ఎన్ కౌంటర్ చేశారని, ఆమె పేరు పై దిశ చట్టం వచ్చిందని, కానీ దళిత మాదిగ బిడ్డపై జరుగితే ఇదే స్థాయిలో ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. దళితుల పట్ల వివక్షత స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఐక్య కార్యాచరణ రూపొందించి తేజ శ్రీ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రొల గంగాధర్, అడ్వకేట్ రాజు కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చేపురి శ్యామ్ మాదిగ,బీఎస్పీ జిల్లా కార్యదర్శి హరీష్ గురిజల,బీఎస్పీ రూరల్ ప్రధాన కార్యదర్శి నట్ట అనంత్, విజయ్ వారియర్,జిన్న సంపత్, మెగేష్, నట్టా సంజయ్ ,నట్ట మధు,ప్రజా పంత నాయకులు దేవరం, పి డి యస్ యూ అనిల్ దళిత సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, యువజన సంఘాలు,కులసంఘలు తదితరులు పాల్గొన్నారు

కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సత్యనారాయణ హామీ

పక్కాప్లాన్‌తో అమ్మాయిని హత్యా ప్రయత్నం చేశాడని నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని సీపీ సత్యనారాయణ తెలిపారు. తేజశ్రీకి న్యాయం చేయాలని జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో కులమతాలకతీతంగా గ్రామస్తులంతా ర్యాలీ చేపట్టి రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకోతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. అనంతరం మహిళా సంఘాలు ప్రజా సంఘాలు గ్రామస్తులు బస్టాండ్‌లో తేజశ్రీకి న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు. సమాచారం అందుకున్న సీపీ సత్యనారాయణ ఆందోళనకారులను సముదాయించే ప్రయత్నం చేశారు. ప్రేమ పేరుతో తేజశ్రీని నమ్మబలికించి పక్కాప్లాన్‌తో మనుసులో ఏదో పెట్టుకొని నిందితుడు హత్యాయత్నం చేశాడని తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి చట్టం ప్రకారం కఠినంగా శిక్షించనున్నట్టు తెలిపారు. కుటుంబానికి ప్రభుత్వం ద్వారా రావాల్సిన సాయం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా నిందితుడిపై హత్యాయత్నం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వల్ సెక్షన్ల పైన కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

పోలీస్ బందోబస్తు మధ్య తేజశ్రీ అంత్యక్రియలు

జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో పోలీస్ బందోబస్తు మధ్య తేజశ్రీ అంత్యక్రియలను నిర్వహించారు. శనివారం నుంచి శుక్రవారం వరకు పోలీస్ బందోబస్తు నిర్వహించారు. తేజ శ్రీ అవయవ దానం అనంతరం నిజామాబాద్‌లో పోస్టుమార్టం నిర్వహించి జక్రాన్‌పల్లి గ్రామం వరకు తేజశ్రీ మృతదేహం పోలీస్ బందోబస్తు మధ్యన తీసుకువచ్చి సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో అంత్యక్రియలను నిర్వహించారు.



పోలీసబందోబస్తు మధ్య మృతదేహంతరలింపు



ఆందోళన చేస్తున్న వారిని సముదాయిస్తున్న సీపీ సత్యనారాయణ

ప్రశాంతంగా పండుగలు

సహకరించిన వారందరికీ ధన్యవాదాలు : సీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

గణేష్ విగ్రహ ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం వరకు అలాగే మిలాద్ ఉన్ నబీకి సహకరించిన ప్రతి ఒక్కరికి సీపీ వి. సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివి జన్ పరిధిలోని గణేష్ విగ్రహాల నిమజ్జనం శోభాయాత్ర / మిలాద్ ఉన్ నభీ పండుగ ప్రశాంతంగా ముగిసిందని, ఇందుకు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు అని, ప్రశాంత వాతావరణంలో పండుగలు జరిగేలా సహకరించిన హిందూ, ముస్లిం, సిక్కు, క్రిస్టియన్, ఇతర మతాల ప్రజలు, సార్వ జనిక్ గణేష్ మండలి, గణేష్ మండలి కమిటీలు, మజీద్ కమిటీలు, ప్రతిఒక్కరు చాలా సహకరించారని, ఇదే విధంగా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రెవెన్యూ శాఖ ఆర్.డి.ఓలు, తహసిల్దార్లు, అటవీశాఖ, ఫైర్ సర్వీస్, ఎన్.సి.సి, వాలంటీరుల వివిధ ఇతర శాఖల అధికారులు యంచ గ్రామ ప్రజలు సిబ్బంది, ఎలక్ట్రానిక్ / ప్రింట్ మీడియా ప్రతినిదులు మొదలగువారందరికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

60 అడుగుల మట్టి గణపతి నిమజ్జనం



నిమజ్జన ప్రక్రియను ప్రారంభిస్తున్న మేయర్



60 పీట్ల మట్టిగణనాథుడిని నిమర్జనం చేస్తున్న నిర్వాహకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్రంలోనే అతి పెద్ద మట్టి గణపతిని ప్రతిష్టించిన రవీతేజ సొసైటీ గణేశ్ మండలి వద్ద 60 అడుగుల మట్టి గణపతి నిమర్జన కార్యక్రమాన్ని మేయర్ దండునీతు కిరణ్ శుక్రవారం ప్రారంభించారు. అంతకుముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ.. శ్రీ రవితేజ యూత్ సొసైటీ వారు గత 13 సంవత్సరాలుగా భారీ మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బంగారం లక్కీ డ్రా ను మేయర్ తీశారు.

ఈ లక్కీ డ్రాలో మొదటి డబ్బా నుండి తీసిన డ్రాలో పాపాయి రవి రాంపూర్ గ్రామం, డిచ్ పల్లి మండలం వాస్తవ్యులు రెండవ డ్రాలో యం మోహన్ ఆర్యానగర్‌కు వెళ్లగా వారికీ ఫోన్ ద్వారా సమాచారం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి అధ్యక్షులు నీలగిరి రాజు, కన్వీనర్ కిరణ్, ప్రధాన కార్యదర్శి తర్ల రమేష్, కోశాధికారి గైని మహేందర్, ఉపాధ్యక్షులు గైని దయాసాగర్, తర్ల నాగరాజు సహాయ కార్యదర్శి మోహన్, నీలగిరి చందు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాకేష్, సభ్యులు లక్ష్మణ్, కార్తీక్, రాము, తేజ, శ్రీకాంత్, బంటి, సురేష్, శివ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

19వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె



నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

నవతెలంగాణ-జుక్కల్

తమ డిమాండ్‌లు నెరవేర్చాలని మండలం కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఎదురుగా గత సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శక్రవారంతో 19వ రోజుకు చేరుకుంది. ఈ సంధర్బంగా అంగన్ వాడిల మండల నాయకురాలు సుమలత మాట్లాడుతు న్యాయమైన డిమాండ్లను ప్రభూత్వం నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. సమ్మెలో భాగంగా రోజుకో రూపంలో నిరసనలు వ్యక్తం చేస్తున్నా.. ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. కనీస వేతనం 26 వేలు చెల్లించి, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేసే వరకూ సమ్మె కొనసాగిస్తామని స్పష్టంచేశారు. ఈ సమ్మెలో మండలంలోని యాబై రెండు సెంటర్ల టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పొలం గట్టుపంచాయితీలో ఒకరి హత్య



విచారణ చేపట్టిన పోలీసులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

పొలం గట్టు పంచాయితీ ఒకరి హత్యకు దారి తీసింది. ఈ ఘటన నిజామాబాద్ రూరల్ మండలంలోని కేశపురం గ్రామంలో శుక్రవారం వెలుగుజూసింది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ రూరల్ మండలంలోని కేశపురం గ్రామంలో వినాయక పూజ అనంతరం సత్యంరెడ్డి (45), చెన్నారెడ్డి, గంగాధర్ చిన్న విందులో పాల్గొన్నారు. అదే అదును చూసిన చిన్నారెడ్డి, గంగాధర్ కలిసి బీర్ సీసాలతో సత్యంరెడ్డిపై దాడి చేశారు. తీవ్ర గాయాలపాలనై సత్యం రెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. అనంతరం సత్యం రెడ్డి కుటుంబీకులు, గ్రామస్తులు నిందితుడి ఇంటి ముందు బైఠాయించారు. గతంలో కూడా సత్యం రెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గట్టు సమస్య ఉందని పథకం ప్రకారమే సత్యం రెడ్డి అడ్డు తొలగించుకుంటే భవిష్యత్తులో ఎటువంటి సమస్య ఉండదని హత్య చేసినట్లు ఆరోపిస్తున్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

నగరంలో 3న ప్రధాని పర్యటన

పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి : వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రధాని నరేంద్ర మోడీ నిజామాబాద్ పర్యటనకు హాజరవుతున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి జిల్లా అధికారులకు సూచించారు. అక్టోబర్ 3వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు విచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ యాదవ్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని పర్యటన ఏర్పాట్లపై జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ, ఇతర జిల్లా ఉన్నతాధికారులు వీసీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాని పర్యటనకు సంబంధించి జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఇప్పటికే అవసరమైన ఏర్పాట్లను ప్రారంభించినట్టు సిఎస్ దృష్టికి తెచ్చారు. సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేసి ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. సీ.ఎస్ శాంతికుమారి మాట్లాడుతూ, ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రణాళికబద్ధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. హెలిపాడ్, కాన్వాయ్, సెక్యూరిటీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని మార్గ నిర్దేశం చేశారు. ఆయా శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రధాని పర్యటన ఏర్పాట్లను బాధ్యతాయుతంగా చేపట్టాలని సూచించారు. ప్రధాని పర్యటన సందర్భంగా ఎక్కడ కూడా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, అదనపు డీసీపీలు జయరాం, గిరిరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



వీసీకి హాజరైన కలెక్టర్, సీపీ..



వీసీలో మాట్లాడుతున్న సీఎస్

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం



నిమజ్జనానికి తరలివచ్చిన గణనాథుడు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణం లోని 11రోజుల పాటు ఘనంగా కార్యక్రమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గురువారం రాత్రి నుండి నిమజ్జన కార్యక్రమం ను పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ జీవన్ కుమార్ అధ్వ ర్యంలో నిమజ్జ నోత్సవానికి చెరువు కట్టపై అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశారు. ప్రతిష్టించిన గణనాథులను ఎంతో భక్తి శ్రద్ధలతో గణేశులను అలంకరించి డి జే సౌండ్‌లు, బ్యాండ్ బృందాల తో శోభయాత్ర ను ప్రధాన వీధుల గుండా యువకులు మహిళలు పిల్లలు చిన్నారులు ఆడుతు పాడుతూ నృత్యాలు చేస్తూ పెద్ద చెరువు వద్దకు తరలివెళ్లారు. అక్కడ మున్సిపల్ కమిషనర్ జీవన్ కుమార్ ఏర్పాటు చేసిన క్రేన్ తో గణేశుని నిమజ్జనం చేశారు. మున్సిపల్ చైర్మన్, కమిషనర్ సత్యనారాయణ, జీవన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సారి కూడా వినాయకుడి నవరాత్రులు పూజలు నిర్వహించి ఎంతో భక్తి శ్రద్ధలతో పాటలు పాడుకుంటూ, కోలాటం ఆడుతూ, కేరింతలు కొడుతూ బై బై గణేశా అంటూ ప్రశాంతంగా శోభ యాత్ర నిర్వహించినట్టు తెలిపారు. అన్ని రకాలుగా ఏర్పాటు చేశామని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని ఆయన అన్నారు. అలాగే ఎల్లారెడ్డి పట్టణ ప్రజలపై వినాయకుడి ఆశీస్సులు ఉండాలని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుడిని కోరుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి యువకులు సభ్యులు,భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎస్సారెస్పీకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

నవతెలంగాణ-నిజామాబాద్

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఉత్తర తెలంగాణ వర ప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లోకొనసాగుతోంది. శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో 11 వేల 818 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నట్టు ప్రాజెకుట అధికారులు తెలిపారు. ఎస్సారెస్పీ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు(90.313 టీఎంసీలు) కాగా అదే స్థాయి నీరు నిల్వ ఉన్నట్టు తెలిపారు. ఎస్సారెస్పీ పూర్తిస్థాయిలో నిండటంతో నిండుకుండను తలపిస్తుంది.

కర్రగణపతికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న పైడి రాకేశ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

డొంకేశ్వర్ మండల కేంద్రంలో గల కర్ర గణపతికి చివరి రోజున శుక్రవారం నియోజకవర్గ బీజేపీ నాయకుడు పైడి రాకేష్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ విడిసీ రాకేష్ రెడ్డినీ సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ కర్ర సత్య గణపతి ప్రతిష్టాపన చేయడం గొప్ప విషయం అని హిందువుల ఐక్యత ఇలాంటి వాటితో తెలుస్తుందని అన్నారు. డోంకేశ్వర్ ఆదర్శం అని దేవాలయాల్లో పార్టీలు అనే మాట ఉండకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పైడి రాకేష్ రెడ్డి కూతురు సుచరిత రెడ్డి, బీజేపీ మండల అద్యక్షుడు సురేందర్,కళ్లెం సంతోష్ రెడ్డి,చిన్న తదితరులు పాల్గొన్నారు.

భారత్ వికాస్ పరిషత్ తరపున

వికలాంగులకు జైపూర్ ఫూట్స్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచితంగా జైపూర్ కాళ్లు పెట్టించాలని నిర్ణయించినట్టు నిర్వహకులు తెలిపారు. వికలాంగుల వివరములు 9490452604 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని సూచించారు. ఒకవేళ పదిమంది వికలాంగులు ఉన్న యెడల వారికి ఉచితముగా ఇందూరులోనే పెట్టించనున్నట్టు తెలిపారు.

నవీపేట్‌లో ఆయుష్మాన్ భవ హెల్త్ మేళ



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని సిహెచ్ సి లో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భవ హెల్త్ మేళాను శుక్రవారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రి నుండి స్పెషలిస్ట్ వైద్యులు వైద్య పరీక్షలతో పాటు జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్, ఈ ఎన్ టి, ఆర్థోపెడిక్స్ లతోపాటు జనరల్, స్పెషలిస్ట్ ఒపీలను నిర్వహించారు. ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎంపీపీ సంగెం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు అన్ని రకాల చికిత్సలు అందుబాటులోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు వైద్యులు అవయవదాన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సవితా బుచ్చన్న, వైద్యులు వెంకటేష్, విశాల, సమ్రత్ యాదవ్, కావ్య, సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో గురువారం సాయంత్రం నుండి మొదలైన గణేష్ నిమజ్జన శోభాయాత్ర శుక్రవారం వరకు కొనసాగింది. జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, పి యు సి చైర్మన్, ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి నిమజ్జన వేడుకలలో పాల్గొన్నారు.. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, మామిడిపల్లి మండలాల్లోని పి ప్రీ, గోవింద్‌పేట్, ఇస్సపల్లి, గగ్గుపల్లి, ఆలూరు, మచ్చర్ల, దేగాం, ఖానాపూర్ తదితర గ్రామాలలోని వినాయక విగ్రహాలను గ్రామ శివారులోని చెరువులలో నిమజ్జనం చేశారు. అపార్ట్మెంట్ వాసులు సైతం ఉత్సాహంగా శోభాయాత్రలో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ ,కమిషనర్ ప్రసాద్ చౌహన్, తహసిల్దార్ శ్రీకాంత్, తదితరులు నిమజ్జనాన్ని పర్యవేక్షించినారు. ఏసీపి జగదీష్ చందర్, ఎస్ హెచ్ ఓ సురేష్ బాబు ,,ఎస్సై, పోలీస్ సిబ్బంది ఏ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కౌన్సిలర్లు, సర్పంచులు నిమజ్జన సంబరాలలో పాల్గొన్నారు.

కందకూరి రాముకు డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ కామర్స్ విభాగంలో కందుకూరి రాముకు తెలంగాణ యూనివర్సిటీ డాక్టరేట్ ను శుక్రవారం ప్రసవనం చేశారు.కందుకూరి రాము తెలంగాణ యూనివర్సిటీ లో కామర్స్ విభాగం డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాంబాబు గోపిశెట్టి పర్యవేక్షణలో భారతదేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని తెలంగాణ యూనివర్సిటీ సమర్పించారు. తన పరిశోధనలో రాష్ట్రాలవారీగా వివిధ రంగాల విదేశీ పెట్టుబడుల ప్రవాహం ఏ విధంగా ఉందో పరిశీలించి, విదేశీ పెట్టుబడుల ప్రభావం వల్ల వివిధ రంగాలు ఎలా అభివృద్ధి చెందుతున్నాయో సమగ్రంగా గణాంకాల సాయంతో వివరించారు. తన పరిశోధనను సలహాలను, సూచనలను, గణాంకాల పట్ల అవగాహన కల్పించి ప్రోత్సహించిన తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి కి పరిశోధకుడు రాము కృతజ్ఞతలు తెలిపారు. తన పరిశోధనలకు ఎప్పటికప్పుడు ముందుకు వెళ్లేలా కృషి చేసిన డాక్టర్. గంగాధర్, డాక్టర్. జి. శ్రీనివాస్, డాక్టర్.ఏ.పున్నయ్య, డాక్టర్ శ్వేత,రాజు పాల్గొన్నారు.

అంగన్వాడీ జేఏసీతో ప్రభుత్వం చర్చలు జరపాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్
- అంగన్వాడీల భిక్షాటన

నవతెలంగాణ-విలేకరులు



కమ్మర్‌పల్లి : మాట్లాడుతున్న నూర్జహాన్

కమ్మర్‌పల్లి: అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జేఏసీ నాయకులతో చర్చలు జరపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని హాస కొత్తూర్ చౌరస్తా వద్ద 19 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులకు ఆమె మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల సమ్మె పట్ల ప్రభుత్వం చూపుతున్న అలసత్వం మూలంగా అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు, గర్భిణులకు పౌష్టికాహారం అందడం లేదన్నారు. దశాబ్దాలుగా పనిచేస్తున్న అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, పనికి తగ్గ వేతనం లేదన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రతతోపాటు రూ. 26 వేల వేతనం అందించాలన్నారు. వివిధ జిల్లాల్లో నాయకులు, అంగన్వాడి ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం నిరావధిక సమ్మె చేస్తున్న ఉద్యోగులను తొలగిస్తామని బెదిరించడం సరైన విధానం కాదన్నారు. ప్రభుత్వ స్పందించి సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని, విరమించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంజుల, అంగన్వాడీ టీచర్లు చిలువేరి బాలమణి, మంజుల రాణి, మారుపాక పద్మ, పెదంబులు లావణ్య మేకల అంజని దేవి, కత్తెరపాక శోభ, చింత సువర్ణ, ఆయాలు పాల్గొన్నారు.

ముప్కాల్: మండల కేంద్రంలో అంగన్ వాడి టీచర్లు తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలంటూ భిక్షాటన చేస్తూ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. పెన్షన్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద భీమ రూ.5 లక్షల రూపాయల ప్రకటించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె యధావిధిగా కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు వసంత, అమినా బేగం, మేఘన, వాణి, జ్యోతి, వరలక్ష్మీ పద్మ సరితా, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ:అంగన్వాడీ ఉద్యోగులు సమ్మెలో భాగంగా భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి భూస విజయ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

నవీపేట్:తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వం ఉన్నత అధికారులతో బెదిరింపు చర్యలకు పాల్పడడం సరైనది కాదని గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు అన్నారు. మండల కేంద్రంలో అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలువక పోవడాన్ని తీవ్రంగా ఖండించారు. అంగన్వాడీల సహనాన్ని పరీక్షించొద్దని ప్రభుత్వానికి హితవు పలికారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా మూడోసారి అధికారంలోకి వస్తామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు కేవలం ఆల్ ఫీల్ గుడ్ పేరుతో మభ్యపెట్టాలనుకుంటే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. వెంటనే కనీసం వేతనం 26వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు శివ రాజమ్మ, మాధవి, సుజాత, జయ తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా పట్టణ కేంద్రంలో బిక్షటన చేస్తూ నిరసనలు తెలిపారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వం దిగి వచ్చి వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు సమ్మెలో అంగన్వాడి సెక్టార్ నాయకులు ప్రమీల గంగా లక్ష్మి కార్యకర్తలు ఉన్నారు.



ముప్కాల్ : భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



బాల్కొండలో భిక్షాటన చేస్తున్న టీచర్లు



నవీపేట్ : మాట్లాడుతున్న రమేష్‌బాబు

ప్రజాస్వామ్య దేశాల్లో ఎన్నికలే కీలకం

ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి



ఓటింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజాస్వామ్య దేశాలలో ఎన్నికలు కీలకంగా ఉంటాయని, ఎన్నికల ద్వారానే సమర్థ పాలన కొనసాగుతుందని, ప్రజలకు కావలసిన అభివృద్ధి ఫలాలను అత్యధికంగా అందజేయవచ్చని ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బ్రాహ్మణపల్లి క్రాస్ రోడ్ వద్ద గల ఆల్ ఫోర్స్ నరేంద్ర పాఠశాలలో ఎన్నికల ప్రోటోకాల్‌ను పాటిస్తూ ఏర్పాటు చేసినటువంటి హౌస్ ఎలక్షన్స్ ప్రక్రియ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నాయకుల భవిష్యత్తును తేల్చి చెప్పేవి ఎన్నికలేనని, విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే ఎన్నికల పట్ల అవగాహన కల్పించడానికి, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ విభాగాల కెప్టెన్లు, వైస్ క్యాప్టెన్లకు ఎన్నికల వాతావరణం తలపించేలా నిర్వహించినారు.. కార్యక్రమంలో సుమారుగా 80 మంది ఔత్సాకులు పాల్గొని, కేటాయించిన గుర్తులను ప్రచారం చేసుకొని ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హార్ట్ ఎటాక్ నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

నవతెలంగాణ- కంఠేశ్వర్

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎల్లమ్మగుట్టలో గల మెడికవర్ ఆసుపత్రి వైద్యులు సీపీఆర్ ఫర్ ఆల్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు ఎమర్జెన్సీ ఫిజిషియన్ హెడ్ డా.ఫణికృష్ణ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులకు, కార్పొరేషన్ కార్యాలయాల ఉద్యోగులకు, షాపింగ్ మాల్స్ ఉద్యోగులకు, సిబ్బందికి హార్ట్ ఎటాక్ వచ్చిన వ్యక్తికి సీపీఆర్ ఎలా చేయాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుండె వైద్యులు సందీప్ రావు మాట్లాడుతూ క్రమం తప్పకుండా వ్యాయామంతో పాటు సరైన ఆహారం, వేళపాటు నిద్ర అవసరమని, ఇవి పాటించకపోతే గుండెను ప్రమాదంలో పడవేసినట్లేనని అన్నారు. కార్యక్రమంలో గుండె వ్యాధినిపుణులు డా.సంజయ్, డా.మీనూ స్పందన, డా.కార్తీక్, డా.రవికిరణ్ , డీఎంఎస్ డా.యజ్ఞ, మార్కెటింగ్ హెడ్ వినయ్ లు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లాలోని ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లు మంజూరు చేసినట్టు స్థానిక ఎమ్మెల్యే ,బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి శుక్రవారం తెలిపారు నియోజకవర్గంలోని నందిపేట్ ,,ఆర్మూర్ పట్టణం, మాక్లూర్ ,,ఆర్మూర్ కు నాలుగు కోట్ల చొప్పున ,నూతన మండలాలైన డొంకేశ్వర్, ఆలూర్ మండలాలకు ఐదు కోట్ల చొప్పున నిధులు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

1న బంజార భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

పాంగ్రాలో అక్టోబర్ ఒకటవ తేదీన బంజారా భవనానికి భూమి పూజ కార్యక్రమానికి తండా నుండి పెద్ద ఎత్తున ప్రజలు రావాలని తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ రూరల్ మండలం చక్రధర్ నగర్ తాండ, బంజారా నాయకులకు ఎంపీపీ బానోత్ ప్రేమ్‌నాయక్, మండల బంజారా అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ హరి నాయక్, గాంధీ నగర్ తండా సర్పంచ్ బాదావత్ అనూష, బంజారా నాయకులు వీర్ కుమార్, గాంధీనగర్ తాండ గ్రామ శాఖ అధ్యక్షులు మారయ్య పాల్గొన్నారు

కొత్తపేటలో పెద్దమ్మ తల్లి ప్రహారీ నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్:

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మెన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, బాజిరెడ్డి జగన్ కొత్తపేట గ్రామంలోని ముదిరాజ్‌ల కుల దేవత పెద్దమ్మ తల్లి ఆలయం చుట్టు ప్రహరీ గోడ కొరకు 3లక్షలు, ముదిరాజ్ సంఘం చుట్టూ ప్రహరీ గోడ కొరకు 2లక్షల 50వేల రూపాయల ను మంజూరు చేశారు వాటి నిర్మాణాలకు శుక్రవారం భూమి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొడి గే లావణ్య ప్రవీణ్ గౌడ్, ఉప సర్పంచ్ సుదర్శన్, సొసైటీ చైర్మెన్ స్వామీ, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, స్వామిగౌడ్, పర్షగౌడ్, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

ఆశాలకు పనికితగ్గ వేతనం అందించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-విలేకరులు



కమ్మర్‌పల్లి : మాట్లాడుతున్న నూర్జహాన్

కమ్మర్‌పల్లి :ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం పనికి తగ్గ వేతనం అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని హాస కొత్తూర్ చౌరస్తా వద్ద సమ్మె కొనసాగిస్తున్న ఆశ కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఆశలు పాల్గొంటున్నప్పటికీ వారిపై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి రాత్రి పగలు తేడా లేకుండా ఆశా కార్యకర్తలు సేవలందించారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా ఏఎన్ఎంలకు చేదోడు వాదోడుగా ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు. ఆశ కార్యకర్తలకు రూ. 18వేల ఫిక్స్ వేతనంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు శాంతి, ఉపాధ్యక్షురాలు లావణ్య, కోశాధికారి సంధ్య, కార్యదర్శి మమత, సహ కారదర్శి లత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భీంగల్:పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆశావర్కర్లు చేపట్టిన సమ్మె శిబిరాన్ని నూర్జహాన్ సందర్శించి మాట్లాడారు. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు

ప్రభుత్వం ఇప్పటికైనా ఆశావర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు సుకన్య శాంతి కళావతి లావణ్య నీలోఫర్ శోభ అంబికా సునీత రాధిక విజయ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్:మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు రోడ్డుపై ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొండ గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లు 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందారని, రిజిస్టర్లు రాయడం, సర్వే చేయడం, ఆన్లైన్ పని చేయడం, బిపి, షుగర్స్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులు గుర్తిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మా క్లూర్ పిహెచ్ సి అధ్యక్షురాలు అన్నమని సువర్ణ, జ్యోతి, సునీత, మాదాపూర్ లావణ్య, కల్లెడ పిహెచ్సి అధ్యక్షురాలు సునీత, వీణ, సరోజ, మమత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



మాక్లూర్‌లో..



భీంగల్‌లో

స్వామినాథన్‌కు సిఫార్సుల అమలుకు

ఉద్యమాలు చేయడమే ఆయనకు నివాళి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



స్వామినాథన్‌కు నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

భారత వ్యవసాయ రంగాన్ని నిలబెట్టిన గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్‌కు అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోగల ఎన్ఆర్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ.. భారతదేశంలో ఆహార ధాన్యాల అధిక ఉత్పత్తి పై కృషిచేసిన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్‌కు తన సంతాపాన్ని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దేశంలో తీవ్ర కరువు కాటకాలు వస్తున్న సందర్భంలో ప్రజలకు ఆహార ధాన్యాలు అందించే లక్ష్యంతో అధిక ఉత్పత్తులకోసం కొత్త వరి వంగడాలు విత్తనాలను తయారు చేయడంలో అగ్రగన్యుడని ఆయన అన్నారు. పంటలకు కనీసం మద్దతు ధరలు అందించాలని అనేకసార్లు తన సిఫార్సుల ద్వారా ప్రభుత్వానికి అందించిన స్వామినాథన్‌ను రైతాంగం మరువలేదని అన్నారు. పెట్టుబడిలో 50శాతానికి అదనంగా కలిపి ధరలు నిర్ణయించాలని ఆయన చేసిన సూచనలను ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు. ఆయన అందించిన సిఫార్సులను అమలుకు రాబోయే రోజుల్లో బలమైన రైతు ఉద్యమాలను నిర్మించాలని అవే ఆయన కన్నా కలలకు సహకారం చేయడంలో ఆయనకు అర్పించే నిజమైన నివాళిలు అవుతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి దేషెట్టి సాయారెడ్డి, ఉపాధ్యక్షులు టీ. కృష్ణ గౌడ్, కే. గోపాల నగేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకూ సంక్షేమ ఫలాలు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

బీఆర్ఎస్ పార్టీలోకి నిజామాబాద్ రూరల్ మండలం సారంగాపూర్ గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నివాసంలో జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ లో చేరుతున్నారు అని పేర్కొన్నారు.జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్, గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందని జగన్ అన్నారు.

రైతుల సహకారంతోనే సహకార సంఘాలు బలోపేతం

- చైర్మన్ చెలిమెల మల్లికార్జున్



మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-ధర్పల్లి

సహకార సంఘాలు రైతు సోదరుల సహకారంతో బలోపేతమవుతాయని అందుకే వారి శ్రేయస్సుకొరకే తాము పాటుపడుతున్నామని ధర్పల్లి సింగిల్ విండో చైర్మన్ చెలిమెల మల్లికార్జున్ అన్నారు. చైర్మెన్ అధ్యక్షతన శుక్రవాంం సొసైటీ ఆవరణలో మహాజన సభ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. సొసైటీ జమ ఖర్చులు,అలాగే లావాదేవీల ఇతర అంశాలను సెక్రెటరీ గుజ్జుల సంతోష్ రెడ్డి చదివి వినిపించారు. అనంతరం దుబ్బాక గ్రామ రైతులు తమ గ్రామంలో అదనంగా కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని ఎంపిటిసి పెండ గంగాధర్ సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి వడ్ల కొనుగోలు సీజన్‌లో సమయానికి కాంటాలూ కాకా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఒకే సెంటర్ ద్వారా కాంటాలు ఆలస్యమవుతున్నారని రైతులు కల్లాల వద్ద పడిగాపులు పడుతున్నారని అన్నారు,సొసైటీ ద్వారా అదనంగా గ్రామములో మరో సెంటర్ ఏర్పాటు చేసి ఇబ్బందులను తొలగించాలని, ఒకవేళ సొసైటీ వారు ఏర్పాటు చేయకుంటే తాము ఐసిడిసిఎంఎస్ ద్వారా అదనపు సెంటర్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని తెలిపారు. పాలకవర్గం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యపై స్పందిస్తామని తెలిపారు. అనంతరం చెర్మన్ మాట్లాడుతూ ప్రతి సీజన్లో రైతులకు ఇబ్బందులు లేకుండా పాలక వర్గం అన్ని విధాలా సహకారం అందిస్తుందని అన్నారు. గత వరి కొనుగోళ్ల సమయంలో అకాలవర్షం పడి రైతులతోపాటు నిర్వహణలో కూడా అనేక ఇబ్బందులు ఎదురయ్యాన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మజీద్,వైస్ చేర్మెన్ గున్నయ్య, డైరెక్టర్లు సాలేహ బేగం, శ్రీనివాస్ నాయక్,బాలు నాయక్,విట్టల్ నాయక్, మహేందర్, రమేష్, నర్సాగౌడ్, పోత రాజు, ప్రేమలత, నౌసి, నాయకులు పుప్పాల సుభాష్,కోతి శేఖర్ రెడ్డి,అజయ్,రవి,తదితరులు పాల్గొన్నారు.

సిద్ధాపూర్‌లో పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో శుక్రవారం మండల పశు వైద్య అధికారుల ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం, ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, సిద్ధాపూర్ సర్పంచ్ తొంటి లక్ష్మీ నర్సయ్య పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో 35పశువులకు సాధారణ చికిత్స, 48 దూడలను నట్టల నివారణ మందులు, (29) గేదెలలో గర్భకోశ వ్యాధులకు చికిత్స, 496 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు చేశామని డాక్టర్ హన్మంత్ రెడ్డితెలిపారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది విజయ జీవీవో, సత్యం, శ్యామల, విజయ, గోపాల మిత్రులు, వీడీసి సభ్యులు పాల్గొన్నారు.

జాడి జమాల్పూర్ సొసైటీలో మహాజన సభ

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని జాడీజమాల్‌పూర్ గ్రామంలో శుక్రవారం సొసైటీ చైర్మెన్ అంతయ్య అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ మహాజన సభలో సొసైటీ నిర్వహించిన లావాదేవీలపై సీఈఓ శివరామకృష్ణ వివరించారు. అనంతరం సొసైటీ చైర్మెన్ అంతయ్య మాట్లాడుతూ సొసైటీ పరిధిలో మొత్తం 217 మంది రైతులకు గాను 125 మంది రైతులకు రుణమాఫీ అయిందని తెలిపారు. మిగిలిన 92 మందికి ప్రభుత్వం త్వరలో రుణమాఫీ చేయాలని సభ్యులు తీర్మానించారు. ఈ సమావేశంలో సంఘ వైస్ చైర్మెన్ అనూష బాయి, డైరెక్టర్ మరియా కుమార్, ఎం.ఆరోగ్య రాజు, వన్నెల నరసింహులు, శ్రీనివాసరావు, నార్ల వెంకటేశ్వరరావు, పెద్ద మల్కాబోయి, క్లర్క్ కారామత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మొక్కల రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నవతెలంగాణ-పిట్లం

మొక్కల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బోధన్ సబ్ డివిజన్ పోస్టల్ అధికారి వేణు అన్నారు. శుక్రవారం మండలంలోని మద్దెల్ చెరువు పాఠశాలలో మేరా మట్టి - మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అత్యధిక ఫ్రీడమ్ ఫైటర్స్‌లలో మద్దెల్ చెరువు గ్రామంలో అత్యధిక స్వాతంత్ర సమరయోధులు ఉన్నట్లు పేర్కొని వారి పేర్లను తెలియజేసి, వారి కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజల సహకారంతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కొంత మట్టిని సేకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దోపిడి వ్యవస్థ నిర్మూలన ద్వారానే కులాల నిర్మూలన

నవతెలంగాణ-బోధన్

దేశంలోని పేద ప్రజలను, శ్రామికవర్గాన్ని దోపిడి చేస్తున్న ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలన ద్వారానే కులాల నిర్మూలన సాధ్యమని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా బోధన్ సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ అన్నారు. శనివారం సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో సీపీఐ (ఎం-ఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కుల, మత విద్వేషాలకు వ్యతిరేకంగా ప్రచార సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిబాపూలే సమాజాన్ని శోధించి సత్యం తెలుసుకోవాలని, ప్రజల కోసం సత్యం చెప్పాలని ఆశిస్తూ అంటరానితనం, కుల వ్యవస్థకు అవమానాలతో కొందరిని శ్రమజీవులను చూసే విధానానికి వ్యతిరేకంగా 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్‌ను స్థాపించారని అన్నారు. అది స్థాపించి నేటికీ 150 ఏండ్లు అయిందని అయినా నేటికీ అంటరానితనం, అవమానాలు, కుల పీడన, దోపిడీలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాలకు మూలం ఈ దోపిడీ వ్యవస్థలోనే ఉన్నాయని దీనికి బలమైన వర్గ పోరాటాలు నిర్మించడమే మొదటి కర్తవ్యమని పేర్కొన్నారు. అలాగే సాంఘిక వివక్ష, కుల పీడన, అణచివేతలకు వ్యతిరేకంగా సాంఘిక ఉద్యమాలను నిర్మించాలని, చైతన్యంతో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్, సి.హెచ్.గంగయ్య, వార్డు సభ్యులు లక్ష్మీబాయి, గంగారాం, మారుతి, భీమ్‌రావు, నర్సింలు, లక్ష్మి, సరూబాయి, పీరాజీ, గంగారాం పాల్గొన్నారు.



ఆట్లాడుతున్న నాయకులు మల్లేష్

పిజియోథెరపీ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

• ఎంఈవో సేవ్లా



మాట్లాడుతున్న ఎంఈవో సేవ్లా

నవతెలంగాణ-గాంధారి

పిజియోథెరపీ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో సేవ్లా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక పాఠశాలలో ప్రతివారం నిర్వహించే పిజియోథెరపీ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని శారీరకంగా ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో టీచర్లు పెంటయ్య, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్ అందజేత

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని చిన్నకొడప్‌గల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పాఠశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షులు షేర్ అలీ బెల్టు, టై, ఐడెండీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ప్రైమరీ పాఠశాలలో తన విద్య అభ్యాసం పూర్తి చేసినందున జ్ఞాపకార్థం నిమిత్తం ప్రతి ఏటా విద్యార్థులకు తన వంతు సహకారంగా ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న బాల బాలికలకు బెల్టు, టై, ఐడెంటి కార్డులను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాణిక్‌రావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



టై, బెల్టులు అందజేస్తున్న షేర్ అలీ

ఆధార్‌కార్డు లింక్ సమస్యలను పరిష్కరించండి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఆధార్‌కార్డు లింక్ సమస్యలను పరిష్కరించాలని ఎల్లారెడ్డి బీసీ సంఘం అధ్యక్షులు కురుమ సాయిబాబా కోరారు. ఎల్లారెడ్డి మండలంలో ఆధార్‌కార్డు లింక్ రేషన్ కార్డులో చేయుట కొరకు ఎల్లారెడ్డి మండల ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో స్థానిక తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఎల్లారెడ్డి ఆధార్ సెంటర్లు పనిచేయకపోవడం వల్లన తీవ్ర ఇబ్బందులు పడుతుండటం చూసి ఎల్లారెడ్డి బీసీ సంఘం అధ్యక్షులు కురుమ సాయిబాబా చొరవ తీసుకుని తహసీల్దార్‌తో మాట్లాడి వారికి వినతిపత్రాన్ని అందజేశారు. దానికి తహసీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

రైతుల కోసమే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం

• సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్

నవతెలంగాణ-మద్నూర్



మాట్లాడుతున్న విబడో చైర్మన్

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం రైతుల అవసరాల కోసమే కొనసాగుతుందని రైతుల కోరిక మేరకే విత్తనాలు, ఎరువులు విక్రయిస్తున్నామని సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్ తెలిపారు. శుక్రవారం సంఘ భవనంలో మద్నూర్ సింగిల్ విండో 53వ మహాజనసభను చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాజనసభలో వ్యవసాయదారులు వచ్చే రబీ సాగు కోసం స్టిక్ డీఏపి అందుబాటులో ఉండేలా చూడాలని శనగ విత్తనాలు రైతులు తెలిపిన కంపెనీ విత్తనాలే తీసుకురావాలని కోరారు. రైతుల కోరిక మేరకే రబీ పంటల సాగు కోసం విత్తనాలు, ఎరువులు సరైన వాటిని తీసుకువస్తామని చైర్మన్ రైతులకు హామీనిచ్చారు. సింగిల్ విండో కార్యనిర్వాహణ అధికారి జే బాబురావు సంఘం ఖర్చు, ఆదాయం వివరాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ శంకర్‌రావు, సింగిల్‌విండో పాలకవర్గం సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్పోర్ట్స్‌మీట్‌లో సత్తా చాటిన ఎల్లారెడ్డి మైనార్టీ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఈ నెల 25 నుంచి 27వరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో ఎల్లారెడ్డిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన 4గురు విద్యార్థులు పథకాలు సాధించడంతో పాటు, 6గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పద్మ సుధాకర్ శుక్రవారం వెల్లడించారు. అండర్ 14 విభాగంలో నిర్వహించిన 200 మీటర్ల పరుగు పందెం, హైజంప్ విభాగాల్లో సయ్యద్ మూస ప్రథమ బహుమతులు సాధించాడని తెలిపారు. అలాగే అండర్ 14 చెస్ పోటీలో సయ్యద్ అనస్ ద్వితీయ బహుమతి సాధించాడని, డి.చంద్రసింగ్ అండర్ 17 విభాగంలో నిర్వహించిన 1500 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతి సాధించాడన్నారు. వీరికి ఉమ్మడి జిల్లాల ఆర్ఎల్‌సి బషీర్, విజిలెన్స్ అధికారులు అహ్మద్ జియా, హమీద్, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ పతకాలు, ప్రశంసాపత్రాలను అందించారని తెలిపారు. త్వరలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాఠశాలకు చెందిన చంద్రసింగ్ (కబడ్డీ - అండర్ 17), సూఫియాన్ (వాలీబాల్ - అండర్ 17), డి అఫ్రోజ్, సాయికిరణ్ (కబడ్డీ - అండర్ 14) మొహమ్మద్ ఆసిఫ్, అఫ్రోజ్ (వాలీబాల్ - అండర్ 14) విభాగాల్లో ఎంపిక అయ్యారన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను శనివారం పాఠశాల ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడల్లో ప్రతిభ చాటేలా కృషి చేసిన పాఠశాల పిఈటి కొండా భాస్కర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటడం హర్షణీయమన్నారు.



అభినందిస్తున్న ప్రిన్సిపాల్

పంట బీమా కల్పించాలి

• రైతు ఉత్పత్తిదారుల సంఘం మహాసభలో తీర్మానం

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు నాబార్డు అధికారులు, అలాగే భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ మహాసభలో రైతు ఉత్పత్తిదారులు సంఘం సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ముఖ్యంగా రైతులు పండించే పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, ఇక్కడ అత్యధికంగా పండించే సోయా పంటకు సోయా విత్తన శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ మహాసభకు మద్నూర్ మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ చాట్ల గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ఆనంద్‌రావు స్టేట్ సెక్రటరీ కిసాన్ సంగ్, అర్జున్‌రావు డైరెక్టర్ ఎఫ్‌పీఓ, నాబార్డ్ నబ్కోను థామస్ మోడీ, మద్నూర్ నాబార్డ్ అధికారి సయ్యద్ యూసుఫ్, రైతు బిడ్డ వెటర్నరీ డాక్టర్ బండివార్ విజయ్ కుమార్, అనిల్ అప్ప, బిచ్కుంద చైర్మన్, కొండా గంగాధర్ ఆత్మ కమిటీ చైర్మన్, మద్నూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ పండిత్ రావు పటేల్, ఏఎంసి డైరెక్టర్ హనుమంతరావు పటేల్, ఏఎంసి అధికారి సత్యం, మద్నూర్ ఎఫ్‌పిఓ చైర్మన్ బిఓడి డైరెక్టర్లు రైతు ఉత్పత్తి దారుల సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సభలో పలువురు

మంగళ్‌పహాడ్‌లో ఉపాధి హామీ గ్రామసభ

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఉపాధి హామీ గ్రామ సభను శుక్రవారం నిర్వహించారు. సర్పంచ్ బట్టు బట్టు హనుమండ్లు అధ్యక్షతన ఉపాధి హామీ డీఆర్పి శైలజతో పాటు సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు సమావేశంలో చర్చించారు. 2022 మార్చ్ నుంచి 2023 మార్చ్ నెల చివరి వరకు గ్రామానికి ఉపాధి హామీ నిధులు ఎన్ని వేల కోట్ల రూపాయలు మంజూంంసరయ్యాయో వాటిపై సంబంధిత జిల్లాస్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఎడపల్లి మండలంలోని 12 గ్రామాలలో ఈ బృందం పనులను పరిశీలించి నివేదికలను తయారు చేశారు. చెరువులో పూడిక పనులు, కాలువ తీత పనులు, మొక్కల పెంపకం, మొక్కలకు నీరు పోయడం, ఉపాధి కూలీలకు పనులు కల్పించడంపై డిఆర్పి శైలజ ఇంటింటా సర్వే నిర్వహిస్తూ జరిగిన అభివృద్ధి పనుల చోటకు సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వనజ నాగరాజు, ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ బండ మనోహర్, పంచాయతీ బిల్ కలెక్టర్ పద్మావతి, కార్యదర్శి రామిరెడ్డి, సీనియర్ మేట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



గ్రామసభల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

సర్వీస్ రోడ్డు గుండా బస్సులు ప్రారంభం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని దగ్గి రోడ్డు వద్ద గల సర్వీస్ రోడ్డు గుండా ఆర్.టి.సి. బస్సులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆర్.టి.సి బస్సులు ప్రారంభం కావడంతో దగ్గి రోడ్డు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతమున్న బస్సు షెల్టర్ బస్సులు దిగి ఎన్‌హెచ్44 జాతీయ రహదారిని దాటి వెళ్లడం వలన గతంలో ఎంతో మంది రోడ్డు ప్రమాదంలో మరణించారు. నిజామాబాద్ నుండి కామారెడ్డికి బస్సులు సర్వీసు రోడ్డు గుండా రాకుండా జాతీయ రహదారిపై వచ్చి బస్సు షెల్టర్ వద్ద ప్రయాణికులు దిగి రోడ్డు దాటేవారు. నాలుగు గ్రామాల సర్పంచ్‌లు, ఎం.పి.టి.సిలు, ఆ గ్రామాల నాయకులు కామారెడ్డి డిపో మేనేజర్ ఇందిరాను కలిసి సమస్యలు చెప్పిన వెంటనే స్పందించినట్లు తెలిపారు. కాగా శుక్రవారం నుండి నిజామాబాద్ నుంచి కామారెడ్డికి వచ్చే ఆర్డినరరీ బస్సు సర్వీస్ రోడ్డు ప్రారంభమయ్యాయి. హైవే రోడ్డు కాంట్రాక్టర్‌ను కలిసి సర్వీస్ రోడ్డుకు ఇరుపక్కల తారు వేయాలని సూచించినట్లు తెలిపారు. వారు స్పందించి గుంతలు ఉన్న చోట మట్టి వేసి చదును చేశారు. దగ్గి చుట్టూ గ్రామ ప్రజలు డిపోమేనేజర్ ఇందిరాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో చిన్న మాలయ్య సాకలి రాజయ్య, రమేష్ రావు, శంకర్, పొన్న పెద్ద నర్సయ్య, పీరయ్య, సాయిలు, గంగాధర్, మురళి తదితరులు పాల్గొన్నారు.



పశువులకు వైద్యం అందజేత

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని సంతాయిపేట్ గ్రామంలో గురువారం కురిసిన భారీవర్షానికి 200ల పశువుల మంద భీమేశ్వర వాగులో కొట్టుకుపోయింది. విషయం తెలుసుకున్న జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ సింహరావ్ వెంటనే స్పందించి పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వాటిలో 3 పశువులు సీరియస్‌గాను మిగతా 159 పశువులు గాయాలతో ఉన్నవి మెత్తం 162 పశువులకు చికిత్సలు నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో డా.సింహరావ్, కామారెడ్డి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గ్రామంలోని అన్ని వీధులు తిరిగి, వాగును కూడా సందర్శించారు. అన్ని పశువులకు దగ్గరుండి చికిత్సలు చేయించారు. ఉదయం నుండి చికిత్సలు అందించిన డా.రామ్‌చందర్, పోచయ్య, కొండల్‌రెడ్డి, ప్రేమ్‌సింగ్, జేవీవో బాలు, మహిపాల్‌రెడ్డి, బ్రహ్మం, సర్పంచ్, గ్రామపెద్దలు, పాడి రైతులు, కామారెడ్డి పాలకేంద్రం మేనేజర్ సిబ్బంది, గ్రామ పాల కేంద్రం అధ్యక్షులు పాల్గొన్నారు.



గేదెలకు వైద్యం చేస్తున్న పశువైద్యులు

వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట గ్రామానికి చెందిన కాతా మల్లమ్మ (50) అనే వివాహిత అదృశ్యమైంది. ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్లమ్మ గత వారం రోజుల నుంచి కనబడడం లేదు. బంధువుల ఇళ్లల్లో, చుట్టుపక్కల వెతికినా లాభం లేకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఆమె ఇంటి నుంచి గులాబీ కలర్ చీరతో వెళ్లిందని పేర్కొన్నారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి



నవతెలంగాణ-దోమకొండ

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజాప్రతినిధులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని 12వ వార్డులో ఎంపీటీసీ కోటా సదానంద నిధుల నుంచి శుక్రవారం బోరు మోటర్‌ను సర్పంచ్ అంజలి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజలి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు కాలనీవాసులకు నీటి ఇబ్బందులు లేకుండా ఉండాలనే బోర్ మోటార్ వేయించామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్, ఎంపీటీసీ కోటా సదానంద, వార్డ్ మెంబర్ బొమ్మరి శ్రీనివాస్, బి.సతీష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మెన్



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని గండివేట్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముధోల్లి నూతన వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని ముద్దెల్లి, సీతాయిపల్లి గ్రామంలో నిర్మించిన గోదాములను ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డితో కలిసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాధబలరాం, జడ్పీటీసీ సభ్యులు శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు, గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, ముద్దెల్లి పిఏసిఎస్ చైర్మెన్ సజ్జనపల్లి సాయిరాం, గాంధారి పిఏసిఎస్ చైర్మెన్ సాయికుమార్, గండివేట్ సర్పంచ్ ఫరూక్, ముద్దెల్లి సర్పంచ్ పిట్ల కళావతి లక్ష్మణ్, మండల కోఆప్షన్ మెంబర్ ముస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతో అంగవైకల్యాన్ని నివారించొచ్చు



ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-పిట్లం

ఫిజియోథెరపీ వ్యాయామంతో అంగవైకల్యాన్ని నివారించవచ్చునని డాక్టర్ విశాలాక్షి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని భవిత సెంటర్లో విద్యనభ్యసిస్తున్న వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిత సెంటర్లో విద్యనభ్యసిస్తున్న 11 మంది వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. వికలాంగ విద్యార్థుల ఇంటి వద్ద వారి తల్లిదండ్రులు కొన్ని వ్యాయామ ఆసనాలు నిర్వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమల్ కిషోర్, ఎమ్ఎల్ఎస్ అశోక్, కంప్యూటర్ ఆపరేటర్ అంబయ్య, గంగాధర్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్‌లో మేరీ మట్టి మేరీ దేశ్

నవతెలంగాణ-మద్నూర్



75వ స్వాతంత్ర్యపు అమృతోత్సవాల ముగింపులో భాగంగా మేరీ మట్టి మేరీ దేశ్ మట్టికి నమస్కారం- వీరులకు వందనం క్యాంపెయిన్‌లో భాగంగా పోస్ట్ ఆఫీస్ అధికారులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని స్వాతంత్ర్య సమరయోధులు పుట్టిన గడ్డ నుండి మట్టిని సేకరించి వారిని సత్కరించారు. కార్యక్రమంలో స్వతంత్ర సమరయోధులు నాగ్నాసెట్ తమ్మెవారు కుమారుడైన రమేష్ సెట్, తమ్మెవారు కుటుంబీకులకు, సర్పంచ్ సురేష్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోధన్‌కు చెందిన పోస్ట్ అధికారి వేణు, మద్నూర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
12
శనివారం | సెప్టెంబర్ 30, 2023 | www.navatelangana.com

మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్‌లో రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చిత్రపటానికి శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మహిళలు పాలాభిషేకం చేశారు. మహిళ సంఘ భవనం ఫ్లోరింగ్ కు రూ.5లక్షలు మంత్రి ప్రశాంత్ రెడ్డి మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మహిళా సంఘాల సభ్యులు సర్పంచ్ సక్కారం అశోక్ మంత్రి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. మహిళా సంఘ భవనంలో అదనపు పనుల కోసం నిధులు మంజూరు చేసిన మంత్రి ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీసీ భాగ్యలక్ష్మి, వీఓఏ లు రజిత, కృష్ణవేణి, రుచిత, భాగ్యలక్ష్మి, మహిళ సంఘ సభ్యులు గంగామణి, ముత్తు, లక్ష్మి, ఎర్రవ్వ, టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైకాని మహేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లను బతుకనిద్దాం..చదువనిద్దాం..

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆడపిల్లను పుట్టనిద్దాం.. ఎదగనిద్దాం.. చదువనిద్దాం, బ్రతకనిద్దాం అని బేటి బచావో బేటి పడావో" అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై శంకర్ అన్నారు.శుక్రవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ తప్పనిసరి పరిస్థితులలో గర్భస్థ శిశువు ఆరోగ్యం పరీక్షించడానికి చేయాల్సిన పరీక్షల్లో లింగనిర్ధారణ పరీక్షలు కూడా చేస్తూ కొన్ని వైద్య పరీక్ష కేంద్రాలు స్కానింగ్ సెంటర్లు ఆధునిక వైద్య సౌకర్యాలను దుర్వినియోగం చేస్తున్నాయని అన్నారు. తగ్గిపోతున్న స్త్రీ, పురుష నిష్పత్తి పెరిగిపోతున్న స్త్రీ భ్రూణ హత్యలను నివారించేందుకు భారత ప్రభుత్వం ఒక చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. పుట్టబోయేది ఆడబిడ్డా.. మగ బిడ్డా.. అని అడగవద్దని అది చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలు పరిష్కరించరా?

- 24 రోజులుగా కొనసాగుతున్న రిలే దీక్షలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. 24 రోజులుగా రిలే దీక్షలు తెలంగాణ యూనివర్సిటీలో కొనసాగుతున్నాయి. శుక్రవారం రిలే దీక్షకు ముఖ్య అతిథి పార్ట్ టైం అసోసియేషన్ అధ్యక్షులు తెలుగు డిపార్ట్‌మెంట్ కనకయ్య పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీ నేరవేర్చక పోవడంతో గత్యంతరం లేక దీక్షలు చేపట్టారన్నారు. వీరి న్యాయమైన డిమాండ్‌ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేసి న్యాయం చేయాలని కనకయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి దత్తాహరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంటాక్ట్ సురేష్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ నాగేశ్వర రావు, డాక్టర్ జలంధర్, డాక్టర్ దేవరాజ్ శ్రీనివాస్, డాక్టర్ స్వామి రావు, డాక్టర్ నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

120 కోట్ల రూ.లతో అంతర్గత రోడ్లు అభివృద్ధి

- ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలో పలు అభివృద్ధి పనులను శుక్రవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త ప్రారంభించారు. 34వ డివిజన్ మిర్చి కంపౌండ్‌లో కోటి రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు.10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న మహిళ భవనానికి భూమి పూజ చేశారు. 44వ డివిజన్‌లోని పూసలగల్లీలో 49వ డివిజన్ అంబర్‌పేట్‌లో, 45వ డివిజన్ వినాయక్ నగర్‌లో ఒక్కోడివిజన్‌లో కోటి రూపాలతో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ బి ఆర్ ఎస్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సూదం రవి చందర్, సిర్ప రాజు,3 4వ డివిజన్ కార్పొరేటర్ బురుగుపల్లి కల్పన, నుడ డైరెక్టర్ మల్లేష్ గుప్తా,మాజీ ఏఎంసి డైరెక్టర్ జుగల్ కిషోర్ పాండే, కార్పొరేటర్లు బైఖాన్ మధు, మెట్టు విజయ్, ఆకుల హేమలత శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విజయ్ విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో పాఠశాల విద్యార్థులకు వివిధ ప్రాంతాలలో గురువారం పోటీలు నిర్వహించారు. ఇందులో విజయ్ హైస్కూల్, నిజామాబాదుకు చెందిన విద్యార్థులు ఈత పోటీలు, సైక్లింగ్ పోటీలలో ఎన్. తేజస్, ఎస్. మేఘన 50, 100 మీటర్ల విభాగంలో, 100 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగంలో బి.సారుష్కు ప్రథమస్థానం, ఫ్రీస్టైల్ విభాగంలో స్కేటింగ్లో ఎమ్.ఆకాంక్షకు ప్రథమస్థానం, క్రికెట్ అండర్-14 బాలుర రాష్ట్రస్థాయి జట్టులో ఏ.రాజకరణ్ రెడ్డి, బి.ప్రణయసాయిలకు మంచి ప్రతిభ కనబరిచారు. వారిని విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డాక్టర్ అమృతలత ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా బాలాజీ జెండా జాతర

- పాల్గొన్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



జెండాను తీసుకెళ్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని వెల్మల్ గ్రామంలో బాలాజీ జెండా జాతర పండగను శుక్రవారం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పాల్గొని వెంకటేశ్వర మందిరంలో ప్రత్యేక పూజలు చేసారు. ఉదయం నుంచే వెంకటేశ్వర ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి కొబ్బరికాయలు ,చక్కెర, బెల్లం చిన్న చిన్న పతాకాలు, పూలు సమర్పించారు. అనంతరం జెండాను ప్రధాన విధుల గుండా భుజాలపై మోస్తూ కోలాటాలు ఆడుతూ ఊరేగింపు చేపట్టారు. ఏడుకొండలవాడ వెంకటరమణ గోవిందా గోవిందా అంటు భక్తులు జెండా క్రింది నుంచి అటు, ఇటు దూరుతు మొక్కులు చెల్లించుకున్నారు. జెండాను జిల్లా బాలాజీ జెండా ఆలయానికి తీసుకెళ్లి అనంతరం జెండాను తిరుపతికి పంపిస్తామమని విడిసి సభ్యులు , గ్రామస్తులు తెలిపారు. వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి దగ్గర ఉండి అన్నం ఆయన వడ్డించాడు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మహిళలు యువకులు,,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ 11 వ రోజు అందోళనలో బాగంగా తెలంగాణ యూనివర్సిటీ లోని మెయిన్ గేట్ ముందు మానవహారం నిర్వహించి మమ్ములను రెగ్యులరైజ్ చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు బట్టు సురేష్ మాట్లాడుతూ గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేసి యూనివర్సిటీలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి వాళ్ళ జీవితాల్లో వెలుగు నింపాలని కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేసే కేసిఆర్ తెలంగాణ యూనివర్సిటీ లో పనిచేస్తున్న ఉద్యోగులను కూడా రెగ్యులరైజ్ చేసి మా జీవితాల్లో వెలుగు నింపి వాళ్ళని ఆదుకోవాలని ఆయన కోరారు.మ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే వచ్చేనెల ఏడు నుండి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ కార్యదర్శి టికోజీ, రామకృష్ణ, నరేష్, దిగంబర్, సతీష్, సుధీర్, ప్రేమ్ కుమార్, తిరుపతి, గంగాధర్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అటవీ అభివృద్ధికి చేసిన కృషి అమోఘం

- బదిలీపై వెళ్లిన రేంజ్ అధికారికి ఘనంగా వీడ్కోలు
- ఫారెస్ట్ రేంజ్ అధికారులు, సిబ్బంది

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ జిల్లాలోనే ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధి పెద్దదని, ఇక్కడ విధులు నిర్వహించడం కత్తిమీద సాములా ఉండేదని ఒకే మహిళా అధికారిని హిమచందన రేంజ్ అధికారిగా భాద్యతలు స్వీకరించిన తర్వాత సిబ్బంది, ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకుంటు రేంజ్ అబివృద్ధి కి, అటవీ సంపద పరిరక్షణకు అహర్నిశలు కృషి చేశారని అటవీ శాఖ అధికారులు అన్నారు. శుక్రవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి సెంట్రల్ నర్సరీ లో విడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు స్వికరించిన రవి మోహన్ భట్ కు సన్మానించిన అనంతరం సిరికొండ రేంజ్ అధికారి వినయ్, నిజామాబాద్ నార్త్ రేంజ్ అధికారి పద్మారావు, కమ్మర్‌పల్లి రేంజ్ అధికారి రవీందర్, డిప్యూటీ రేంజ్ అధికారి ఎం శ్రీనివాస్, సెక్షన్ అధికారులు రేంజ్ అధికారిని హిమచందన చేసిన సేవలను కొనియాడారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో రేంజ్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చారని కొనియడారు. సిబ్బందికి తోడుగా ఉంటు ఇటు ప్రజలతో, ఉన్నతాధికారులతో మమేకమై బాధ్యతలను నిర్విరామంగా చేపట్టారని అన్నారు. నూతనంగా భాద్యతలు స్వీకరించిన రవి మోహన్ భట్‌కు సహాయ సహకారాలు అందజేస్తామని సిబ్బంది పేర్కొన్నారు. కార్యక్రమం లో డిప్యూటీ రేంజ్ అధికారి అసిఫోద్దిన్, సెక్షన్ అధికారులు బాబురావు, సుబ్బారావు, అనంద్, రాజేశ్వర్, బీట్ అదికారులు, స్ట్రయికింగ్ ఫోర్స్ సిబ్బంది హిమచందనకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.



సన్మానంచేస్తున్న సిబ్బంది

బంజారా భవన్ శంకుస్థాపనకు ప్రజలందరూ తరలిరావాలి

- ఎంపీపీ , జడ్పీటీసీ

నవతెలంగాణ-మోపాల్

జిల్లా కేంద్రంలో దాదాపు 8 కోట్లపై చిలుకు నిధులతో చేపట్టే బంజారా భవనం నిర్మాణం కోసం మంత్రులు సత్యవతి రాథోడ్, ప్రశాంత్ రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లాలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వస్తున్నారని ఎంపిపి లతా కన్నీరాం, జడ్పీటీసీ కమల నరేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో గిరిజన ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 20 సంవత్సరాల క్రితం గిరిజనులు ప్రతి తాండా నుండి డబ్బులు పోగు చేసుకుని జిల్లా కేంద్రంలో బంజారా భవనం నిర్మాణం కోసం భూమి కొనుగోలు చేశారని ఆయన తెలిపారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మంత్రి ప్రశాంత్ రెడ్డి సహకారంతో మూడు కోట్ల 10 లక్షల రూపాయలు మంజూరు చేయించారని, తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే బంజారాలకు గుర్తింపుని ఇచ్చి సర్పంచి, ఎంపీపీ, జిల్లాలో ముఖ్య పదవులను ఇచ్చారని అన్నారు. చిరకాల కోరిక అయిన జిల్లాలో బంజారా భవన్ నిర్మించడానికి కూడా వారు చేసిన కృషిని మర్చిపోలేమని బంజారా సోదరులందరి తరవున వారికి ధన్యవాదాలు తెలిపారు. అక్టోబర్ 1న ఆదివారం జరిగే కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన నాయకులు అధికారులు పాల్గొంటారని వెల్లడించారు. జిల్లాలో ఉన్న గిరిజన సేవాలాల్ రామారావు మహరాజ్ భక్తులు, జిల్లాలోని న్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనిధులు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక కృషితోనే సాధ్యమైందని ఆయన అన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు, మండల నాయకులు సర్పంచులు పాల్గొన్నారు.



కరపత్రాలను పంచుతున్న నాయకులు

జగన్ కబంధహస్తాల్లో న్యాయవ్యవస్థ, పాలన విభాగం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో న్యాయ వ్యవస్థని, పాలన విభాగాన్ని జగన్ తన కబంధహస్తాల్లో ఉంచుకున్నారని నిజామాబాద్ టిడిపి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి దేగాం యాదగౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నిజామాబాద్ నగరంలో మూడవరోజు శుక్రవారం రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు చూస్తుంటే భయంకరంగా ఉన్నాయని అన్నారు. ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి 21 రోజులుగా జైల్లో ఉంచడాన్ని తీవ్రంగా ఖండించారు. కరోనా కష్టకాలంలో దళిత డాక్టరు మాస్కులు కూడా పంపిణీ చేయడం లేదని ప్రశ్నిస్తే వేధించి వేధించి సస్పెండ్ చేశారని గుర్తు చేసుకున్నారు. ఆర్థిక దోపిడీ చేసిన వారిని ఆంధ్ర ప్రజలు సీఎం కుర్చీలో కూర్చోబెట్టి పెద్ద తప్పు చేశారని అన్నారు. ఇలాంటి పరిస్థితులు వస్తాయని ప్రజలు గ్రహించలేదని, ఏది ఏమైనా చంద్రబాబు నాయుడు నిజాయితీగా బయటికెళ్తారని అన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఫిరోజ్, ప్రతాప్ రెడ్డి, అర్బన్ సీనియర్ నాయకులు అంబిక సత్యనారాయణ, శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, రాములు, రవికుమార్ పాటిల్, అతిక్, నాగేశ్వరరావు, శ్రవణ్,రాజేశ్వర్, రాజేశ్వర్ గుప్తా, కోటేశ్వరరావు, ప్రకాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యాదాగౌడ్

గొల్ల, కుర్మల జీవనోపాధికి ప్రభుత్వం కృషి

- లాబ్ధిదారులకు 16 గోర్ల యూనిట్ అందజేత
- ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గొల్ల, కుర్మల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని, వారి జీవనోపాధికి లక్షల రూపాయలు వెచ్చిస్తూ గొర్రెలను కొనుగోలు చేసి అందజేయడం హర్షించదగ్గ విషయమని ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ అన్నారు.శుక్రవారం ఇందల్ వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో అందజేసిన 16యూనిట్ల గొర్లను లాబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి గొల్లకుర్మల జీవనోపాధికి ఇతర రాష్ట్రాల నుండి గొర్లను తెప్పించి లాబ్దిదారులకు అందజేయడం హర్షణీయమన్నారు.మొదటి విడతలో 20మంది లాబ్దిదారులకు అందజేయడం జరిగిందని, రెండవ విడత లో 16యూనిట్లను అందజేసినట్లు వివరించారు. ఒక్కో యూనిట్ లో 20 గొర్లు, ఒక పొట్టేలును అందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని గుంటూరు జిల్లా మాచర్ల నుండి తెప్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. గొర్లకోసం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక కృషి చేశారని, వచ్చే ఎన్నికల్లో ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్లల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రఘునథన్ రాము, సినియర్ నాయకులు డీకోండ సుదిర్,మండల పశువైద్యదికారి గంగా ప్రసాద్,జేవిఓ రాజు, గోల్ల కుర్మ సంఘం గ్రామ అధ్యక్షులు రాజేశ్వర్, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు, సంఘ సబ్యులు పాల్గొన్నారు.



గొర్రెలు పంపిణీ చేసిన ఎంపీపీ

ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారిగా రవి మోహన్ భట్ బాధ్యతల స్వీకరణ

- స్వాగతం పలికిన సిబ్బంది

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారిగా రవి మోహన్ భట్ భాద్యతల స్వీకరించారు. ఇప్పటి వరకు రేంజ్ అధికారిగా భాద్యతలు చేపట్టిన హిమచందన హైదరాబాద్ లోని అటవీ ప్రధాన కార్యాలయంలో రిపోర్ట్ చేయనున్నారు .శుక్రవారం రేంజ్ కార్యాలయంలో రేంజ్ అధికారిని హిమచందన నుండి రవి మోహన్ భట్ భాద్యతలు స్వికరించారు. రవి మోహన్ భట్ ఇప్పటి వరకు కామారెడ్డి జిల్లా గాంధారి రేంజ్ అధికారిగా పనిచేశారు. సాదారణ బదిలీ లో భాగంగా ఇందల్ వాయి రేంజ్ అధికారిగా నియామకం పొందారు. అనంతరం రవి మోహన్ భట్ మాట్లాడుతూ రేంజ్ పరిధిలో అటవీ సంరక్షణకు తనవంతు సిబ్బంది తో కలిసి కృషి చేస్తానని, ప్రజలు కుడా అటవీ అధికారులకు సహకరించాలని కోరారు.గతంలో ఇంచార్జీ రేంజ్ అధికారి గా కొన్నినేలల పాటు బాద్యతలను నిర్వర్తించారు.ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్‌కు అటవీశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. హిమచందన ఇందల్ వాయి నుండి రిలీవ్ అయ్యారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న రవిమోహన్ భట్

ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రశాంత్ రెడ్డికే మా ఓట్లు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గంలోని ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికే మా ఓట్లు వేస్తామని కమ్మర్ పల్లి ముస్లిం కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని మసీదులో ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ముస్లిం కమిటీ సమావేశాన్ని అధ్యక్షులు అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బాల్కొండ నియోజకవర్గం నుండి పోటీ చేసే వేముల ప్రశాంత్ రెడ్డి కి కమిటీ సభ్యులందరూ ఓట్లు వేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ మేరకు ఏకగ్రీవ తీర్మాన ప్రతిని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ కు ముస్లిం కమిటీ సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు అజ్మతు హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింత గణేష్, రైతు విభాగం మండల అధ్యక్షుడు బద్దం రాజశేఖర్, ముస్లిం కమిటీ సభ్యులు యాకూబ్, పాషా, ఎంఏ హలీం, జమాలుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



తీర్మాన పత్రం అందజేస్తు ముస్లింసోదరులు

యూనిఫాంల పంపిణీ

నవతెలంగాణ-ముప్కాల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి మంజూరు చేసిన పాఠశాల యూనిఫాంలను కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పంపిణీ చేశారు. దుస్తుల పంపిణి అనంతరం పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జి.వినోద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతలో 195 యూనిఫాంలను మంజూరు చేసిందని ఆమె అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ జి.మమత, వైస్ ఛైర్మన్ నాగమణి, పాఠశాల అధ్యాపకులు, పాఠశాల కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

నేడు మిట్టపల్లి పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఎంపికలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి మండలంలోని మిట్టపల్లి పాఠశాల క్రీడా మైదానంలో శనివారం నిజామాబాద్ రూరల్ జోన్ స్కూల్ గేమ్స్ కబడ్డీ,ఐట్య, ఖో- ఖో అండర్- 14 . 17 బాల బాలికల జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మర్కంటి గంగామోహన్ శుక్రవారం తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు నిజామాబాద్ రూరల్ జోన్ (డిచ్ పల్లి,మోపాల్, మాక్లూర్) పాఠశాలల నుండి ప్రతి ఈవెంట్లో నలుగురు క్రీడాకారులు వరకు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. నేడు ఉదయం 9:30 వరకు స్కూల్ బోనఫైడ్ సర్టిఫికెట్ తో హాజరుకావాలని కోరారు.ఇక్కడ ఎంపిక చేసిన జట్లను వచ్చేనెల 3న జడ్పిహెచ్ఎస్ బాల్కొండ పాఠశాల క్రీడా మైదానంలో జరిగే జిల్లా స్థాయి కబడ్డీ, ఖో ఖో టోర్నమెంట్ కు పంపను న్నట్లు తెలిపారు.

టీఎస్ పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి : ఎన్ఎస్‌యుఐ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని తెలంగాణ యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ముందు తెలంగాణ యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షులు శ్రీశైలం మాట్లాడుతూ.. గ్రూప్-1 ప్రిలిమ్స్ ఎగ్జామ్ మళ్లీ రద్దు కావడంపై అభ్యర్థులు, నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని వాపోయారు. పరీక్షల నిర్వహణలో బోర్డు చేతగానితనం వల్లే గ్రూప్ 1పరీక్ష మరోసారి రద్దయిందని విమర్శించారు. టీఎస్పీఎస్సీ చైర్మన్ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ బోర్డు మీద తమకు నమ్మకం పోయిందని, రాష్ట్ర ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి కలిసి మార్కెట్లో చేపలను అమ్మినట్లు ప్రతి పేపరుని అమ్ముతున్నారని ఎద్దేవా చేశారు. పరీక్ష రాసిన అభ్యర్థులకు లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో టీఎస్పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేయాలని హైకోర్టు చెప్పినా ప్రభుత్వం మాత్రం మళ్లీ పాత బోర్డుతోనే పరీక్ష నిర్వహించిందని మండిపడ్డారు. పరీక్ష సమయంలో కనీసం బయోమెట్రిక్ కూడా తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓఎంఆర్ షీట్లో హాల్ టికెట్ నెంబర్ ఇతర వివరాలు లేకుండా పరీక్షను ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ యూనివర్సిటీ నాయకులు మహేష్, అభినయ్, అనిల్ కుమార్, నిరుద్యోగులు శంకర్, గజేందర్, సుమన్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

- ఆరోగ్య సిబ్బందిని హెచ్చరించిన డిఎంఓ



మాట్లాడుతున్న డీఎంఓ

నవతెలంగాణ-బాల్కొండ

వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆరోగ్య సిబ్బందిని హెచ్చరించిన డిఎంఓ డాక్టర్ తుకారాం రాథోడ్ హెచ్చరించారు. మండల పరిధిలో రోజురోజుకు విస్తరిస్తున్న కీటక జనిత వ్యాధులు, సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డెంగ్యూ వ్యాధి తీవ్రత, సీజనల్ వ్యాధులపై చేపట్టవలసిన నియంత్రణ చర్యలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మురికి నీరు నిల్వలు లేకుండా చూడాలని ,ఇంటింటికి ఆరోగ్య సర్వే చేపట్టాలని, ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చూడాలని , వ్యాధి నిర్ధారణ అనంతరం వారిని ఎల్లప్పుడూ పర్యవేక్షించాలని సిబ్బందిని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, సబ్ యునిట్ అదికారి మురళి,ఆరోగ్య విస్తరణాదికారి ఆడెపు ప్రభాకర్, వెంకట్ రవి, ఆరోగ్య పర్యవేక్షకులు వాణి పాల్గొన్నారు.

త్వరలో ప్రైమ్ ఆశ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ సేవలు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెరికిట్ రోడ్డులో గల ప్రైమ్ ఆశ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో త్వరలో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభిస్తున్నట్లు వైద్యులు శేఖర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ నుండి ఉత్తర్వులు వచ్చినట్టు తెలిపారు. పేద ప్రజలు ఆర్థిక పరిస్థితి బాగాలేని వారికి సైతం ఉచిత సేవలను అందిస్తున్నట్టు ఆయన తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
13
శనివారం | సెప్టెంబర్ 30, 2023 | www.navatelangana.com

జాడి జమాల్పూర్ సొసైటీలో మహాజన సభ

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని జాడీజమాల్‌పూర్ గ్రామంలో శుక్రవారం సొసైటీ చైర్మెన్ అంతయ్య అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ మహాజన సభలో సొసైటీ నిర్వహించిన లావాదేవీలపై సీఈఓ శివరామకృష్ణ వివరించారు. అనంతరం సొసైటీ చైర్మెన్ అంతయ్య మాట్లాడుతూ సొసైటీ పరిధిలో మొత్తం 217 మంది రైతులకు గాను 125 మంది రైతులకు రుణమాఫీ అయిందని తెలిపారు. మిగిలిన 92 మందికి ప్రభుత్వం త్వరలో రుణమాఫీ చేయాలని సభ్యులు తీర్మానించారు. ఈ సమావేశంలో సంఘ వైస్ చైర్మన్ అనూష బాయి, డైరెక్టర్ మరియా కుమార్, ఎం.ఆరోగ్య రాజు, వన్నెల నరసింహులు, శ్రీనివాసరావు, నార్ల వెంకటేశ్వరరావు, పెద్ద మల్యాబోయి, క్లర్క్ కారామత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మొక్కల రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నవతెలంగాణ-పిట్లం

మొక్కల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బోధన్ సబ్ డివిజన్ పోస్టల్ అధికారి వేణు అన్నారు. శుక్రవారం మండలంలోని మద్దెల్ చెరువు పాఠశాలలో మేరా మట్టి - మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో అత్యధిక ఫ్రీడమ్ ఫైటర్స్‌లలో మద్దెల్ చెరువు గ్రామంలో అత్యధిక స్వాతంత్ర సమరయోధులు ఉన్నట్లు పేర్కొని వారి పేర్లను తెలియజేసి, వారి కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజల సహకారంతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కొంత మట్టిని సేకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దోపిడి వ్యవస్థ నిర్మూలన ద్వారానే కులాల నిర్మూలన

నవతెలంగాణ-బోధన్

దేశంలోని పేద ప్రజలను, శ్రామికవర్గాన్ని దోపిడి చేస్తున్న ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలన ద్వారానే కులాల నిర్మూలన సాధ్యమని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా బోధన్ సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ అన్నారు. శనివారం సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో సీపీఐ (ఎం-ఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కుల, మత విద్వేషాలకు వ్యతిరేకంగా ప్రచార సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిబాఫూలే సమాజాన్ని శోధించి సత్యం తెలుసుకోవాలని, ప్రజల కోసం సత్యం చెప్పాలని ఆశిస్తూ అంటరానితనం, కుల వ్యవస్థకు అవమానాలతో కొందరిని శ్రమజీవులను చూసే విధానానికి వ్యతిరేకంగా 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్‌ను స్థాపించారని అన్నారు. అది స్థాపించి నేటికీ 150 ఏండ్లు అయిందని అయినా నేటికీ అంటరానితనం, అవమానాలు, కుల పీడన, దోపిడీలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాలకు మూలం ఈ దోపిడీ వ్యవస్థలోనే ఉన్నాయని దీనికి బలమైన వర్గ పోరాటాలు నిర్మించడమే మొదటి కర్తవ్యమని పేర్కొన్నారు. అలాగే సాంఘిక వివక్ష, కుల పీడన, అణచివేతలకు వ్యతిరేకంగా సాంఘిక ఉద్యమాలను నిర్మించాలని, చైతన్యంతో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్, సి.హెచ్.గంగయ్య, వార్డు సభ్యులు లక్ష్మీబాయి, గంగారాం, మారుతి, భీమ్‌రావు, నర్సింలు, లక్ష్మి, సరూబాయి, పీరాజీ, గంగారాం పాల్గొన్నారు.



ఆట్లాడుతున్న నాయకులు మల్లేష్

పిజియోథెరపీ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంఈవో సేవ్లా



మాట్లాడుతున్న ఎంఈవో సేవ్లా

నవతెలంగాణ-గాంధారి

పిజియోథెరపీ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో సేవ్లా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక పాఠశాలలో ప్రతివారం నిర్వహించే పిజియోథెరపీ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని శారీరకంగా ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో టీచర్లు పెంటయ్య, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్ అందజేత

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని చిన్నకొడప్‌గల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పాఠశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షులు షేర్ అలీ బెల్టు, టై, ఐడెండీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ప్రైమరీ పాఠశాలలో తన విద్య అభ్యాసం పూర్తి చేసినందున జ్ఞాపకార్థం నిమిత్తం ప్రతి ఏటా విద్యార్థులకు తన వంతు సహకారంగా ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న బాల బాలికలకు బెల్టు, టై, ఐడెంటి కార్డులను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాణిక్‌రావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



టై, బెల్టులు అందజేస్తున్న షేర్ అలీ

ఆధార్‌కార్డు లింక్ సమస్యలను పరిష్కరించండి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఆధార్‌కార్డు లింక్ సమస్యలను పరిష్కరించాలని ఎల్లారెడ్డి బీసీ సంఘం అధ్యక్షులు కురుమ సాయిబాబా కోరారు. ఎల్లారెడ్డి మండలంలో ఆధార్‌కార్డు లింక్ రేషన్ కార్డులో చేయుట కొరకు ఎల్లారెడ్డి మండల ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో స్థానిక తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఎల్లారెడ్డి ఆధార్ సెంటర్లు పనిచేయకపోవడం వల్లన తీవ్ర ఇబ్బందులు పడుతుండటం చూసి ఎల్లారెడ్డి బీసీ సంఘం అధ్యక్షులు కురుమ సాయిబాబా చొరవ తీసుకుని తహసీల్దార్‌తో మాట్లాడి వారికి వినతిపత్రాన్ని అందజేశారు. దానికి తహసీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

రైతుల కోసమే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం

- సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్

నవతెలంగాణ-మద్నూర్



మాట్లాడుతున్న విబడో చైర్మన్

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం రైతుల అవసరాల కోసమే కొనసాగుతుందని రైతుల కోరిక మేరకే విత్తనాలు, ఎరువులు విక్రయిస్తున్నామని సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్ తెలిపారు. శుక్రవారం సంఘ భవనంలో మద్నూర్ సింగిల్ విండో 53వ మహాజనసభను చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాజనసభలో వ్యవసాయదారులు వచ్చే రబీ సాగు కోసం స్టిక్ డీఏపీ అందుబాటులో ఉండేలా చూడాలని శనగ విత్తనాలు రైతులు తెలిపిన కంపెనీ విత్తనాలే తీసుకురావాలని కోరారు. రైతుల కోరిక మేరకే రబీ పంటల సాగు కోసం విత్తనాలు, ఎరువులు సరైన వాటిని తీసుకువస్తామని చైర్మన్ రైతులకు హామీనిచ్చారు. సింగిల్ విండో కార్యనిర్వాహణ అధికారి జే బాబురావు సంఘం ఖర్చు, ఆదాయం వివరాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ శంకర్‌రావు, సింగిల్‌విండో పాలకవర్గం సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్పోర్ట్స్‌మీట్‌లో సత్తా చాటిన ఎల్లారెడ్డి మైనార్టీ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఈ నెల 25 నుంచి 27వరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో ఎల్లారెడ్డిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన 4గురు విద్యార్థులు పథకాలు సాధించడంతో పాటు, 6గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పద్మ సుధాకర్ శుక్రవారం వెల్లడించారు. అండర్ 14 విభాగంలో నిర్వహించిన 200 మీటర్ల పరుగు పందెం, హైజంప్ విభాగాల్లో సయ్యద్ మూస ప్రథమ బహుమతులు సాధించాడని తెలిపారు. అలాగే అండర్ 14 చెస్ పోటీలో సయ్యద్ అనస్ ద్వితీయ బహుమతి సాధించాడని, డి.చంద్రసింగ్ అండర్ 17 విభాగంలో నిర్వహించిన 1500 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతి సాధించాడన్నారు. వీరికి ఉమ్మడి జిల్లాల ఆర్ఎల్‌సి బషీర్, విజిలెన్స్ అధికారులు అహ్మద్ జియా, హమీద్, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ పతకాలు, ప్రశంసాపత్రాలను అందించారని తెలిపారు. త్వరలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాఠశాలకు చెందిన చంద్రసింగ్ (కబడ్డీ - అండర్ 17), సూఫియాన్ (వాలీబాల్ - అండర్ 17), డి అఫ్రోజ్, సాయికిరణ్ (కబడ్డీ - అండర్ 14) మొహమ్మద్ ఆసిఫ్, ఆఫ్రోజ్ (వాలీబాల్ - అండర్ 14) విభాగాల్లో ఎంపిక అయ్యారన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను శనివారం పాఠశాల ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడల్లో ప్రతిభ చాటేలా కృషి చేసిన పాఠశాల పి ఈటి కొండా భాస్కర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటడం హర్షనీయమన్నారు.



అభినందిస్తున్న ప్రిన్సిపాల్

పంట బీమా కల్పించాలి

- రైతు ఉత్పత్తిదారుల సంఘం మహాసభలో తీర్మానం

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు నాబార్డు అధికారులు, అలాగే భారతీయ కిసాన్ సంగ్ రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ మహాసభలో రైతు ఉత్పత్తిదారులు సంఘం సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ముఖ్యంగా రైతులు పండించే పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, ఇక్కడ అత్యధికంగా పండించే సోయా పంటకు సోయా విత్తన శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ మహాసభకు మద్నూర్ మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ చాట్ల గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ఆనంద్‌రావు స్టేట్ సెక్రటరీ కిసాన్ సంగ్, అర్జున్‌రావు డైరెక్టర్ ఎఫ్‌పీఓ, నాబార్డ్ నబ్కోను థామస్ మోడీ, మద్నూర్ నాబార్డ్ అధికారి సయ్యద్ యూసుఫ్, రైతు బిడ్డ వెటర్నరీ డాక్టర్ బండివార్ విజయ్ కుమార్, అనిల్ అప్ప, బిచ్కుంద చైర్మన్, కొండా గంగాధర్ ఆత్మ కమిటీ చైర్మన్, మద్నూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ పండిత్ రావు పటేల్, ఏఎంసి డైరెక్టర్ హనుమంతరావు పటేల్, ఏఎంసి అధికారి సత్యం, మద్నూర్ ఎఫ్‌పిఓ చైర్మన్ బిఓడి డైరెక్టర్లు రైతు ఉత్పత్తి దారుల సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సభలో పలువురు

మంగళ్‌పహాడ్‌లో ఉపాధి హామీ గ్రామసభ

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఉపాధి హామీ గ్రామ సభను శుక్రవారం నిర్వహించారు. సర్పంచ్ బట్టు బట్టు హనుమండ్లు అధ్యక్షతన ఉపాధి హామీ డీఆర్పి శైలజతో పాటు సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు సమావేశంలో చర్చించారు. 2022 మార్చ్ నుంచి 2023 మార్చ్ నెల చివరి వరకు గ్రామానికి ఉపాధి హామీ నిధులు ఎన్ని వేల కోట్ల రూపాయలు మంజూంఎరయ్యాయో వాటిపై సంబంధిత జిల్లాస్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఎడపల్లి మండలంలోని 12 గ్రామాలలో ఈ బృందం పనులను పరిశీలించి నివేదికలను తయారు చేశారు. చెరువులో పూడిక పనులు, కాలువ తీత పనులు, మొక్కల పెంపకం, మొక్కలకు నీరు పోయడం, ఉపాధి కూలీలకు పనులు కల్పించడంపై డిఆర్పి శైలజ ఇంటింటా సర్వే నిర్వహిస్తూ జరిగిన అభివృద్ధి పనుల చోటకు సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వనజ నాగరాజు, ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ బండ మనోహర్, పంచాయతీ బిల్ కలెక్టర్ పద్మావతి, కార్యదర్శి రామిరెడ్డి, సీనియర్ మేట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



గ్రామసభల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

సర్వీస్ రోడ్డు గుండా బస్సులు ప్రారంభం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని దగ్గి రోడ్డు వద్ద గల సర్వీస్ రోడ్డు గుండా ఆర్.టి.సి. బస్సులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆర్.టి.సి బస్సులు ప్రారంభం కావడంతో దగ్గి రోడ్డు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతమున్న బస్సు షెల్టర్ బస్సులు దిగి ఎన్‌హెచ్44 జాతీయ రహదారిని దాటి వెళ్లడం వలన గతంలో ఎంతో మంది రోడ్డు ప్రమాదంలో మరణించారు. నిజామాబాద్ నుండి కామారెడ్డికి బస్సులు సర్వీసు రోడ్డు గుండా రాకుండా జాతీయ రహదారిపై వచ్చి బస్సు షెల్టర్ వద్ద ప్రయాణికులు దిగి రోడ్డు దాటేవారు. నాలుగు గ్రామాల సర్పంచ్‌లు, ఎం.పి.టి.సిలు, ఆ గ్రామాల నాయకులు కామారెడ్డి డిపో మేనేజర్ ఇందిరాను కలిసి సమస్యలు చెప్పిన వెంటనే స్పందించినట్లు తెలిపారు. కాగా శుక్రవారం నుండి నిజామాబాద్ నుంచి కామారెడ్డికి వచ్చే ఆర్డినరరీ బస్సు సర్వీస్ రోడ్డు ప్రారంభమయ్యాయి. హైవే రోడ్డు కాంట్రాక్టర్‌ను కలిసి సర్వీస్ రోడ్డుకు ఇరుపక్కల తారు వేయాలని సూచించినట్లు తెలిపారు. వారు స్పందించి గుంతలు ఉన్న చోట మట్టి వేసి చదును చేశారు. దగ్గి చుట్టూ గ్రామ ప్రజలు డిపోమేనేజర్ ఇందిరాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో చిన్న మాలయ్య, సాకలి రాజయ్య, రమేష్ రావు, శంకర్, పొన్న పెద్ద నర్సయ్య, పీరయ్య, సాయిలు, గంగాధర్, మురళి తదితరులు పాల్గొన్నారు.



పశువులకు వైద్యం అందజేత

నవతెలంగాణ-తాద్వాయి

మండలంలోని సంతాయిపేట్ గ్రామంలో గురువారం కురిసిన భారీవర్షానికి 200ల పశువుల మంద భీమేశ్వర వాగులో కొట్టుకుపోయింది. విషయం తెలుసుకున్న జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ సింహరావ్ వెంటనే స్పందించి పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వాటిలో 3 పశువులు సీరియస్‌గాను మిగతా 159 పశువులు గాయాలతో ఉన్నవి మెత్తం 162 పశువులకు చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డా.సింహరావ్, కామారెడ్డి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గ్రామంలోని అన్ని వీధులు తిరిగి, వాగును కూడా సందర్శించారు. అన్ని పశువులకు దగ్గరుండి చికిత్సలు చేయించారు. ఉదయం నుండి చికిత్సలు అందించిన డా.రామ్‌చందర్, పోచయ్య, కొండల్‌రెడ్డి, ప్రేమ్‌సింగ్, జేవీవో బాలు, మహిపాల్‌రెడ్డి, బ్రహ్మం, సర్పంచ్, గ్రామపెద్దలు, పాడి రైతులు, కామారెడ్డి పాలకేంద్రం మేనేజర్ సిబ్బంది, గ్రామ పాల కేంద్రం అధ్యక్షులు పాల్గొన్నారు.



గేదెలకు వైద్యం చేస్తున్న పశువైద్యులు

వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట గ్రామానికి చెందిన కాతా మల్లమ్మ (50) అనే వివాహిత అదృశ్యమైంది. ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్లమ్మ గత వారం రోజుల నుంచి కనబడడం లేదు. బంధువుల ఇళ్లల్లో, చుట్టుపక్కల వెతికినా లాభం లేకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఆమె ఇంటి నుంచి గులాబీ కలర్ చీరతో వెళ్లిందని పేర్కొన్నారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి



నవతెలంగాణ-దోమకొండ

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజాప్రతినిధులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని 12వ వార్డులో ఎంపీటీసీ కోటా సదానంద నిధుల నుంచి శుక్రవారం బోరు మోటర్‌ను సర్పంచ్ అంజలి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజలి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు కాలనీవాసులకు నీటి ఇబ్బందులు లేకుండా ఉండాలనే బోర్ మోటార్ వేయించామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్, ఎంపీటీసీ కోటా సదానంద, వార్డ్ మెంబర్ బొమ్మరి శ్రీనివాస్, బి.సతీష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మెన్



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని గండివేట్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముధోల్లి నూతన వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని ముద్దెల్లి, సీతాయిపల్లి గ్రామంలో నిర్మించిన గోదాములను ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డితో కలిసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాధబలరాం, జడ్పీటీసీ సభ్యులు శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు, గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, ముద్దెల్లి పిఏసిఎస్ చైర్మెన్ సజ్జనపల్లి సాయిరాం, గాంధారి పిఏసిఎస్ చైర్మెన్ సాయికుమార్, గండివేట్ సర్పంచ్ ఫరూక్, ముద్దెల్లి సర్పంచ్ పిట్ల కళావతి లక్ష్మణ్, మండల కోఆప్షన్ మెంబర్ ముస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతో అంగవైకల్యాన్ని నివారించొచ్చు




ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-పిట్లం

ఫిజియోథెరపీ వ్యాయామంతో అంగవైకల్యాన్ని నివారించవచ్చునని డాక్టర్ విశాలాక్షి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని భవిత సెంటర్లో విద్యనభ్యసిస్తున్న వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిత సెంటర్లో విద్యనభ్యసిస్తున్న 11 మంది వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. వికలాంగ విద్యార్థుల ఇంటి వద్ద వారి తల్లిదండ్రులు కొన్ని వ్యాయామ ఆసనాలు నిర్వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమల్ కిషోర్, ఎమ్ఎల్ఎస్ అశోక్, కంప్యూటర్ ఆపరేటర్ అంబయ్య, గంగాధర్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్‌లో మేరీ మట్టి మేరీ దేశ్

నవతెలంగాణ-మద్నూర్



75వ స్వాతంత్ర్యపు అమృతోత్సవాల ముగింపులో భాగంగా మేరీ మట్టి మేరీ దేశ్ మట్టికి నమస్కారం- వీరులకు వందనం క్యాంపెయిన్‌లో భాగంగా పోస్ట్ ఆఫీస్ అధికారులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని స్వాతంత్ర్య సమరయోధులు పుట్టిన గడ్డ నుండి మట్టిని సేకరించి వారిని సత్కరించారు. కార్యక్రమంలో స్వతంత్ర సమరయోధులు నాగ్నాసెట్ తమ్మేవారు కుమారుడైన రమేష్ సెట్, తమ్మేవారు కుటుంబీకులకు, సర్పంచ్ సురేష్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోధన్‌కు చెందిన పోస్ట్ అధికారి వేణు, మద్నూర్ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.